మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
22-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 294
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, బుధవారం, తిథి. దశమి సా.11.04 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, సా:06.37 వరకు, వర్జ్యం: ఉ.03.40-05.11 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.39-12.24 వరకు, రాహుకాలం: మ.12.48-01.25 వరకు

గెహ్లోత్ ఓ మాయగాడు!

'రెడ్ డైరీ'లో ప్రతీ పేజీ.. గురించి చెబితే..
దెబ్బకు గెహ్లోత్ ముఖం మాడిపోవడం ఖాయం

ప్రధాని నరేంద్ర మోదీ

2

కాంగ్రెస్ వచ్చేది లేదు.. చచ్చేది లేదు

కాంగ్రెస్‌కు 20 సీట్లకు మించి రావు

కాంగ్రెస్‌లో అరడజను ముఖ్యమంత్రులున్నారు..
కమల్‌రాజను గెలిపించండి....
నియోజకవర్గమంతా దళితబంధు అమలు చేస్తాం
మధిర ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

కాంగ్రెస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఆలస్యమైందన్నారు.. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మధిర ప్రాంతం కూడా సస్యశ్యామలం అవుతుందన్నారు. కాంగ్రెస్సోళ్లను నమ్ముకుంటే గోస పడతారు.. కరెంట్ ఉండదు. విద్యుత్ సరఫరాకు మంగళం పాడతారు.. అందుకే ఓటు అనే వజ్రాయుధంతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి. -సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్

రాబోయే తరాల మీద భారం మోపేలా కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన
నీళ్లు, నిధులు నియమాకాలు ఇప్పటి వరకు అమలు కాలేదు
దళితుడిని సీఎం చేస్తానని మోసం చేసిన కేసీఆర్
కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక లోటును దాచిపెడుతోంది.. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను రెవెన్యూ లోటుకు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది.. బంగారు తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారు.. ఇచ్చిన హామీలను అమలు చేయలేదు, ఒక్క ప్రాజెక్టు కూడా సరిగా పూర్తి చేయలేదు. దళితుడిని సీఎం చేస్తానన్న హామీ ఎటు పోయింది? కుటుంబ పాలనా, అవినీతికి పాల్పడిన ప్రభుత్వం మనకు కావాలా?.. బీఆర్ఎస్ ప్రజలకు పనికొచ్చే పనులు చేయడం లేదు.. కేంద్రం పెట్రోల్ ధరలు తగ్గించినా.. కేసీఆర్, పెట్రోల్ మీద వ్యాట్ తగ్గించకుండా.. బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేశారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారుతోంది.

- నిర్మలా సీతారామన్

వివరాలు.. 2లో

సూర్యాపేట దశదిశ మార్చిన వీరుడు జగదీష్‌రెడ్డి

కొట్లాడి నిధులను తెచ్చి అభివృద్ధిలో నియోజకవర్గం ప్రథమస్థానం

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో

ఇందిరమ్మ పాలనలో అంతా అరాచకాలే

ఎస్‌సి, ఎస్‌టీలను ఓటు బ్యాంక్‌గానే చూశారు

మంచినీటి బాధలు తీరాయి..
రాములు నాయక్‌ను గౌరవ ప్రదంగా చూసుకుంటాం
వైరా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

వైరా, నవంబర్ 21(మనం న్యూస్): ఇందిరమ్మ రాజ్యంలో అంతా అరాచకాలే..పేదోళ్లు పేదోళ్లగానే ఉండిపోయారు.. మళ్లా ఆ దరిద్రం పాలన మనకెందుకు..? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. వైరా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని మదన్లాల్కు మద్దతుగా ప్రసంగించారు. కాంగ్రెస్‌కు అధికారం వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెబుతున్నారు. ఎందుకు ఆ దిక్కుమాలిన పరిపాలన. ఏం ఉద్ధరించారని, ఆనాడు ఎవ్వళ్లు బాగుపడ్డారని, అంతా అరాచకాలు, పేదోళ్లు పేదోళ్లగానే ఉండిపోయారు. ఎస్టీలు, ఎస్సీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. ఏం చేయలేదు. చేస్తే దళిత, గిరిజనుల పరిస్థితి ఇట్ల ఉండేది కాదు. స్వాతంత్ర్యం వచ్చిన నాడే వారు ఆలోచించి ఉంటే ఈపాటికి దళిత, గిరిజన వర్గాలు బాగుపడాలి. కానీ జరగలేదన్నారు. ఇందిరమ్మ పాలనలోనే ఎమర్జెన్సీ వచ్చింది. ప్రతిపక్షాలను పట్టుకుపోయి జైల్లో వేసి చాలా దుర్మార్గమైన చీకటి రోజులు తెచ్చారు. మళ్లా ఆ దరిద్రం పాలన మనకెందుకు అవసరమే లేదు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత సమీక్షలు జరిపి ..మిగతా 2లో

రైతులను విలన్లుగా చూపొద్దు

పంజాబ్ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ, నవంబర్ 21 : ఢిల్లీలో కాలుష్యం పెరగడానికి రైతులను విలన్లుగా చేయడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను వారు కాల్చడానికి చాలా కారణాలు ఉండొచ్చు.. కానీ దానిని అరికట్టడానికి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పంజాబ్ ప్రభుత్వంపై మండిపడింది. ప్రతియేటా శీతాకాలం ఢిల్లీలో కాలుష్యం పెరగడాన్ని అరికట్టాలని దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. పంట వ్యర్థాలపై పంజాబ్ ప్రభుత్వం ఇచ్చిన నివేదికపై ఇలా స్పందించింది. 'రైతులను విలన్లుగా చూపొద్దు. యంత్రాల ఉపయోగం వంటి అనేక కారణాలు వారికి ఉండొచ్చు. పంటవ్యర్థాలు కాల్చడాన్ని అరికట్టాల్సింది ప్రభుత్వాలే. ప్రభుత్వమే ప్రోత్సహకాలు ప్రకటించవచ్చు కదా..? పంజాబ్‌లో మొత్తంలో కేవలం 20 శాతం కేసుల్లో మాత్రమే జరిమానా విధించారు. జరిమానాతో పాటు ఎఫ్ఐఆర్ వంటి చర్యలను తీసుకోవచ్చు. వరి పెంపకం వల్ల పంజాబ్ నేలల్లో తేమ శాతం తగ్గిపోతుంది.' అని సుప్రీంకోర్టు మండిపడింది. ఢిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడానికి పొరుగు రాష్ట్రాలు కఠిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఇటీవలే ఆదేశించింది. గతంతో పోలిస్తే ఈ నవంబరులో మరింత కాలుష్యమైంది. ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరు 5కు వాయిదా వేసింది.

తెలంగాణ భద్రతకు కేసీఆర్ భరోసా

సతీష్‌కుమార్‌ను మరోసారి గెలిపించి, అభివృద్ధిని కొనసాగనివ్వండి
మంత్రి హరీష్‌రావు
సతీష్ కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

చిగురుమామిడి, నవంబర్ 21 (మనం న్యూస్): తెలంగాణ భద్రతకు కేసీఆర్ భరోసా అని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కేసీఆర్ సారథ్యంలోనే జరుగుతుందని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్, బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పెద్దిరెడ్డి, రాష్ట్ర యువనేత ఇంద్రనీల్‌లతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది గులాబీ శ్రేణులు, ఒగ్గుడోలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలు, బోనాలతో మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ ప్రభుత్వంలోనే సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఎన్నికలంటే మూడు రోజుల పండుగ కాదని, ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్వహించేవని పేర్కొన్నారు. కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని, సతీష్‌కుమార్ ..మిగతా 2లో

సీఎం కేసీఆర్‌కు బుద్ధుందా..!

ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి
కాంగ్రెస్ కావాలి, కరెంటు కావాలి
కేసీఆర్ నే వద్దంటున్న ప్రజలు
ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్
కాంగ్రెస్‌వి గ్యారెంటీ మాటలు-కేసీఆర్‌వి గాలి మాటలు
సీఎం కేసీఆర్ పై భట్టి విక్రమార్క ఫైర్

వివరాలు.. 2లో

గంగుల నిన్నెందుకు గెలిపించాలి..?

రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చావా..?
బిసి మంత్రివి ఎంత మందికి బిసి బంధు ఇచ్చినవ్..?
వడ్ల మంత్రివి తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటావా..?
పంట నష్టపోతే పరిహారం ఎందుకివ్వలేదు..?
15 ఏళ్లుగా ఎమ్మెల్యేవి... పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు?
సిగ్గు లేకుండా పేదల ఇండ్లను కూల్చివేయిస్తావా?
కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్

వివరాలు.. 2లో

నిరంజన్‌కు వందల ఎకరాలు ఎక్కడివి?

గుడి, బడి తేడా లేకుండానే భూమలన్నీ మింగేసిన నిరంజన్ రెడ్డి
నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు
తొమ్మిదేళ్లలో కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడింది
పాలమూరు బిడ్డకు నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలి: రేవంత్ రెడ్డి

2

ఓటు పోటుతో డిపాజిట్లు గల్లంతు

నేను, హరీష్‌లు అండగా ఉంటాం
ఢిల్లీ గద్దల నుండి జాగ్రత్త
ఎద్దు, ఎవుసం తెలువదు.. క్లబ్బు పబ్బులే
ఒరుడు తప్ప రఘునందన్‌రావు చేసిందేమీటి?
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దౌల్తాబాద్, నవంబర్ 21 (మనం న్యూస్): దుర్మార్గుల చేతిలో కత్తి పోట్లకు గురై నేడు మీ ముందు నిలబడ్డ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు అనే పోటుతోనే సమాధానం చెప్పాలని, డిసెంబర్ 03న జరగే కౌంటింగ్‌లో డబ్బాలు తెరిస్తే దుమ్ము రేగి కాంగ్రెస్, బీజేపిల డిపాజిట్లు గల్లంతు కావాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు అన్నారు. గాడిదలకు గడ్డేసి పాలు పిండుదామంటే ఎలా..? కత్తి బీజేపికిచ్చి ప్రభాకర్‌రెడ్డిని యుద్ధం చేయమంటే ఎలా సాధ్యం.. ఈ ఎన్నికల్లో కత్తి ప్రభాకర్‌రెడ్డికి ఇస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో కే.టి.రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ..మిగతా 2లో

గంగుల రిజిస్ట్రేషన్‌లన్నీ రద్దు చేయాలి

గంగులా.. దమ్ముంటే కబ్జా చేసిన భూమి వక్ఫ్ బోర్డుది కాదని నిరూపిస్తావా..?
వక్ఫ్ ఆస్తుల ఆక్రమణపై బహిరంగ విచారణకు సిద్ధమా..?
మూడుసార్లు గెలిచి మైనార్టీలకు ఏం చేశారు..?
వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, ముస్లిం జేఏసీ జిల్లా చైర్మన్ మొహసిన్ అహ్మద్ ఖాన్

వివరాలు.. 2లో

మంచిమాట

జీవితం అంటే ఒక సమస్య నుండి మరొక సమస్యలోకి ప్రయాణించమే. ఏ సమస్యా లేకుండా జీవితం ఉండదు.

శుభోదయం

గెహ్లోత్ ఓ మాయగాడు!

జైపుర్, నవంబర్ 21 : ప్రధాని నరేంద్ర మోదీ రాజస్తాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గెహ్లోత్ ఓ మాయాగాడు అంటూ ఫైర్ అయ్యారు. అతను రాష్ట్రంలో తుపాకులకే ఎక్కువ పనిచెప్పాడని విమర్శించారు. అతని రెడ్డెరి తన దగ్గరుందని అందులోని ప్రతి పేజీ గురించి చెబితే.. దెబ్బకు గెహ్లోత్ ముఖం మాడిపోవడం ఖాయం అని ఆరోపణలు చేశారు. ఈ మేరకు రాజస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లో నేపథ్యంలో బరాసన్ అంటాలో జరిగిన ప్రచారా ర్యాలీలో మోదీ ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై ఈవిధమైన ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ రెడ్ డైరీలో.. ఐదేళ్ల కాంగ్రెస్ పాలనలో రాజస్తాన్లోని ప్రతి భూమి, నీరు, అడవి ఎలా అమ్ముడుపోయాయో అనే వివరాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన పూర్తి డాక్యుమెంటేషన్ తన దగ్గర ఉందన్నారు. ముఖ్యంగా గెహ్లోత్ పాలనలో జరిగిన నేరారోపణలకు సంబంధించిన సమాచారం అంతా ఉందన్నారు. అందుకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో కూడా వైరల్ అవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా మోదీ జూలైలో జరిగిన అసెంబ్లీ సమావేశం గురించి గుర్తుకు తెచ్చుకున్నారు. ఆ సమావేశంలో అప్పటి రాష్ట్ర మంత్రి రాజేంద్ర సింగ్ మహిళల భద్రతా అంశాన్ని లెవనెత్తారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన నేరాల విషయమై ఆత్మపరిశీలన చేసకోవాలని చురకలంటించారు. అంతే ఆ తర్వాత కొన్ని గంటల్లోనే గెహ్లోత్ ప్రభుత్వం ఆయన్ను తొలగించిందంటూ చెప్పుకొచ్చారు. అంతేగాదు ఆయన హాయాంలో జరిగిన అవినీతి గురించి కూడా ప్రస్తావించారు మోదీ. కాంగ్రెస్ అంటే అవినీతి, రాజవంశం, బుజ్జగింపులకు చిహ్నం అంటూ ఎద్దేవా చేశారు. నిజానికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయ్యింది. ప్రస్తుతం మన ముందు అభివృద్ధి చెందిన భారత్‌గా తీర్చిదిద్దడమేనదే లక్ష్యం, కానీ రాజస్తాన్ అభివృద్ధి చెందకుండా అభివృద్ధి చెందిన భారత్‌గా మార్చడమనే లక్ష్యం ఎలా సంపూర్ణమవుతుందన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి చిహ్నం అయినా ఆ మూడే.. దేశానికి అతిపెద్ద శత్రువులని, అవి మన మధ్య ఉన్నంతవరకు అభివృద్ధి చెందిన భారత్‌గా ఎలా మార్చగలం అని నిలదీశారు. ఇంకా మోదీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోని ప్రతిఒక్కరూ సంయమనం లేనివారనని తిట్టిపోశారు. అది మంత్రి అయినా ఎమ్మెల్యే అయినా ఒకేలా ప్రవర్తిస్తారని, ఈ విషయంలో ప్రజలు సైతం చిరాకుపడుతున్నారంటూ చివాట్లు పెట్టారు. కాగా, కరణ్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కునార్ అకాల మరణంతో ఆ నియోజక వర్గంలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. అందువల్ల 200 అసెంబ్లీ స్థానాలున్న రాజస్తాన్‌లో ప్రస్తుతం 199 స్థానాలకే అభ్యర్థులు బరిలోకి దిగారు. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 200 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ 99 సీటులు దక్కించుకోగా, బీజేపీ 73 సీట్లు గెలుపొందింది. దీంతో కాంగ్రెస్ పార్టీ చివరికి బీఎస్పీ ఎమ్మెల్యేలు, స్వతంత్రుల మద్దతు కూడగట్టుకుని గెహ్లోత్‌ని సీఎంగా ప్రమాణం స్వీకారం చేయించింది.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 21 (మనం న్యూస్): కేసీఆర్ బంగారు తెలంగాణ అని చెబుతూ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామాన్ ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె మంగళవారం తెలంగాణలో పర్యటించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆమె అక్కడ ఏర్పాటు చేసిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లోటు బడ్జెట్‌కు తీసుకువచ్చిందన్నారు. 2014లో రాష్ట్రం విభజన సమయంలో తెలంగాణలో ధనిక రాష్ట్రమని, తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని వేలకోట్ల అప్పుల పాలు చేశాడని తెలిపారు. రాబోయే తరాల మీద భారం మోపేలా కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన ఉందన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్‌దని మండిపడ్డారు. తెలంగాణ అవశ్యకతకు సంబంధించిన నీళ్లు, నిధులు నియమాకాలు ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదని ఆమె చెప్పారు. వేలకోట్లు అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా సరిగా పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత అధ్వానంగా ఉందని, ఫిల్లర్లు కుంగిపోవడం మామూలు విషయం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశాడని పేర్కొన్నారు. తాటికొండ రాజయ్యను ఉప ముఖ్యమంత్రిని చేసి ఆరు నెలల్లోనే ఆ పదవి నుంచి తొలగించారన్నారు. కేసీఆర్ ప్రజలు గురించి కాకుండా కేవలం కుటుంబం గురించే ఆలోచిస్తున్నారని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ప్రశ్న పత్రాలు లీకు చేయడం సిగ్గుచేటన్నారు. విద్య ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్రంలో 11 యూనివర్శిటీల్లో 2 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 3016 నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదు.. ఉద్యోగాలు భర్తీ చేయలేదు అని ఆమె తెలిపారు. 17 సార్లు ప్రశ్నపత్రాలు లీక్ చేసి నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకునేలా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని ఏదీ బీఆర్ఎస్ చేయడం లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని అధ్వాన్నంగా తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో 6 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం తెలంగాణకు జాతీయ పసుపు బోర్డును మోదీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చాక ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తీసుకువచ్చిన మతపరమైన రిజర్వేషన్లను తొలగిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని, రాజ్యాంగం ప్రకారం ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్సు తీసుకురావడం సాధ్యం కాదని చెప్పారు. జనవరి 22న అయోధ్య దర్శనానికి తెలంగాణ వృద్ధులను ఉచితంగా తీసుకెళ్తామన్నారు. ప్రధాన మంత్రి కావాలని కేసీఆర్ ప్రాంతీయ పార్టీనీ జాతీయ పార్టీగా మార్చారనిన్నారు. అభివృద్ధి పేరుతో అప్పుడు చేస్తున్నారు తప్పా.. ఏం చేయడం లేదన్నారు. హైదరాబాద్‌లో ఎప్పటి నుంచో ఉన్న కంపెనీలను చూపిస్తూ అభివృద్ధి అంటున్నారని, కానీ ఇతర జిల్లాలలో మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ వచ్చేది లేదు.. చచ్చేది లేదు..

మధిర, నవంబర్ 21 (మనం న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు, చచ్చేది లేదు. ఆ పార్టీకి 20 సీట్లకు మంచి రావని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. మధిరలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో అరడజను ముఖ్యమంత్రులున్నారని ఎద్దేవా చేశారు. భట్టి ముఖ్యమంత్రి కాడని జోస్యం చెప్పారు. నియోజకవర్గానికి ఆరు నెలలకొకసారి వస్తారని, ఆయన వల్ల మధిరకు ఉపయోగం లేదన్నారు. మధిరలో లింగాల కమల్‌రాజ్‌ను గెలిపిస్తే నియోజకవర్గమంతా దళితబంధు అమలు చేస్తామన్నారు. ధరణిని తొలగిస్తామని చెబుతున్నారు. భూమాత పథకం తెస్తారట. ఇది భూమేత పథకం అవుతుందని విమర్శించారు. భట్టి విక్రమార్క అడగకుండానే మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో దళితబంధు అమలు చేశామన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ వల్ల జరిగిన ప్రయోజనమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఆలస్యమైందన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మధిర ప్రాంతం కూడా సస్యశ్యామలం అవుతుందన్నారు. కాంగ్రెస్సోళ్లను నమ్ముకుంటే గోస పడతారు. కరెంట్ ఉండదు. విద్యుత్ సరఫరాకు మంగళం పాడతారు. అందుకే ఓటు అనే వజ్రాయుధంతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. అభ్యర్థి గుణగణాలు, ఆయన వెనుక ఉన్న పార్టీ విధానాలు చూసి ఓటెయ్యాలని కోరారు. ఈ సభలో అభ్యర్థి లింగాల కమల్‌రాజు, లోకసభ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ పాలనలో అంతా అరాచకాలే..

(మొదటిపేజీ తరువాయి)

ఒక దారి పట్టాం. పేదల సంక్షేమం చేశాం అని కేసీఆర్ తెలిపారు.

ఇవాళ మంచినీటి బాధలు తీరాయి..

గోదావరి దగ్గర ఉన్నప్పటికీ మంచినీళ్లు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి చేతకాలేదు. అసెంబ్లీలో నేను చెప్పాను.. ఐదేండ్లలో మిషన్ భగీరథ కంప్లీట్ చేసి ప్రతి ఇంటికి నల్లా పెట్టి నీళ్లు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో మేం నిలబడం, ఓట్లు అడగం అని చెప్పినం. ఛాలెంజ్ చేసి, వెంబడిపడి, పట్టువట్టి దాన్ని తీసుకొచ్చి మీకు అప్పగించినం. మీ కండ్ల ముందర ఉన్నాయి. ఇవాళ మంచినీటి బాధలు తీరాయి అని కేసీఆర్ పేర్కొన్నారు. మదన్‌లాల్ కోరిన కోరికలు నెరవేరుస్తామన్నారు. రాములు నాయక్ చాలా గొప్ప మనిషి. నేను రెక్వెస్ట్ చేసి ఈసారి మదన్‌లాల్ అవకాశం ఇవ్వమంటే ఆయన కూడా పెద్ద మనసుతో సహకరించారు. ఏ మాత్రం విబేధించకుండా రాములు నాయక్ సహృదయంతో పని చేస్తున్నారు. రాములు నాయక్ సముచితమైన గౌరవంలో ఉంటారు. వైరాలో బ్రహ్మాండమైన మెజార్టీ తీసుకురావాలి అని కేసీఆర్ కోరారు. ఈ సభలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంఎల్‌ఏ రాములు నాయక్, ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భద్రతకు కేసీఆర్ భరోసా

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయిందన్నారు. చిగురుమామిడి మండలానికి గోదావరి నీళ్లు తెచ్చానని ఇంకా మిగిలిన అన్ని గ్రామాలకు ఎన్నికల తర్వాత గోదావరి జలాలు అందిస్తానని ఆయన హామీనిచ్చారు. దేశంలో 55 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో లేని అభివద్ధి గడిచిన తొమ్మిదేళ్లలో చేసి చూపించామని హరీష్ రావు అన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బోల్తా పడ్డదన్నారు. ఇప్పుడు మనకు 6 గ్యారంటీలు అని వస్తున్నారు వారి మాటలు విని ఆగం కావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే మరోసారి సతీష్‌బాబుకు అండగా ఉండి కారు గుర్తుపై ఓటేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలలో చర్చ పెట్టండి, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అంశాలను అందరికీ వివరించాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు. నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ముమ్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎలక్షన్లప్పుడు కనబడే టూరిస్టులను నమ్మవద్దని గుట్టలు మాయం చేసేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలకు గురికావద్దని ప్రజానీకానికి తెలిపారు. సతీష్ కుమార్‌కు మద్దతుగా చిగురుమామిడి మండలం వివిధ గ్రామాల నుండి వందలాది మంది వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి హరీష్ రావు, సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బెజ్జంకి లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సింగిల్ విండో వాయిస్ ప్రెసిడెంట్ కరివేద మహేందర్ రెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ రామోజీ రజిత కృష్ణమాచారి, రైతు బంధు జిల్లా బాధ్యులు సాంబార్ కొమురయ్య, రైతు కో-ఆర్డినేటర్ మండల్ వెనుకల తిరుపతి, మాజీ ఎంపీపీ అందే సుజాత, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జక్కుల రవీందర్, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, ముక్కెర పద్మ సదానందం, ఆకారం భవాని శివప్రసాద్, పెద్దపెల్లి సర్పంచ్ భవాని అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు బుద్ధుందా...!

ముదిగొండ, నవంబర్ 21(మనం న్యూస్): ఇందిరమ్మ పాలనలో ఆకలి చావులు ఉన్నాయని అనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు బుద్ధుందా అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. 'ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గంధసిరి, బాణాపురం తండా, బాణాపురం, పెద్ద మండవ, వల్లభి, మల్లారం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాణాపురం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు (సీఎం కేసీఆర్ అన్న కుమార్తె) కల్వకుంట్ల రమ్యారావ్ హాజరై మద్దతు ప్రకటించారు. ముదిగొండ మండలంలో అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం, సిపిఐ, వైఎస్ఆర్టిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే అందరికీ పని కల్పించి తిండి పెట్టిన రాజ్యమన్నారు. పేదలకు ఇండ్లు కట్టించిందని, పేదలందరికీ చదువు చెప్పించిందని, బాంచన్ దొర అన్న సంస్కృతికి బొంద పెట్టి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించి ప్రజలు తలెత్తుకొని ఆత్మగౌరవంతో జీవించేలా హక్కులు ఇచ్చిన రాజ్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు రేషన్ కార్డులు అందాయన్నారు. భూసంస్కరణలు తీసుకువచ్చి పేదలకు భూముల పంపిణీ జరిగిందన్నారు. వందరోజుల ఉపాధి అందరికీ మెరుగైన వైద్యం, గరీబీ హటావో నినాదంతో దేశంలో ఉన్న ప్రజలందరికీ కూడా నీడ అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యానిదన్నారు. ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం గురించి తెలుసుకోకుండా పిచ్చివాడిలా కేసీఆర్ మాట్లాడాడని దుయ్యబట్టారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కారు చీకట్లే అంటున్న ఈ ముఖ్యమంత్రికి సోయి ఉన్నదా..? నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఉత్పత్తి అవుతున్న కరెంటును తాను ఇస్తున్నట్టు గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో కొత్తగా ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు ఎంత కరెంటును ఉత్పత్తి చేశారు అని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. 'కాంగ్రెస్ ఉంటేనే కరెంటు వచ్చిందని, కాంగ్రెస్ కావాలి. కరెంటు కావాలి. కేసీఆర్‌నే ఇప్పుడు ప్రజలు వద్దని అంటున్నారని' తెలిపారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్కటి ప్రజలకు దక్కలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల నిర్మాణం పేరిట ప్రజల సంపదను కొల్లగొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు అదనంగా పొలాలకు పారించలేదని విమర్శించారు. గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు ఇవ్వాల్సి వస్తుందనీ, కావాలనే పేపర్ లీక్ లు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం దక్కకుండా అడ్డుగా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచుదాం, దంచుదాం, దించుదాం, ప్రజల సంపద ప్రజలకు పంచుదామన్నారు.

ఓటు పోటుతో డిపాజిట్లు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలొచ్చాయి కాబట్టి ఢిల్లీ గద్దలు తెలంగాణపై వాలుతున్నాయని, వారి నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతమంది షేర్‌లు, శంషేర్‌లు, బబ్బర్‌ఖాన్‌లు వచ్చినా భయపడమని, సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తుందన్నారు. గత ఉప ఎన్నికల్లో దొంగ మాటలతో గద్దెనెక్కిన రఘునందన్‌రావు ఒక్క హామీ అయినా నెరవేర్చారా అన్నారు. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రస్తుతం గెలిచేందుకు మళ్లీ మోసం మాటలకు తెర తీశాడని, భూములు గుంజుకుంటామని ప్రచారం ప్రారంభించారన్నారు. భూములను గుంజుకోవడం కాదు, అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులను కల్పిస్తామని, ఇందులో ఎటువంటి సందేహమూ లేదన్నారు. 2014 ముందు కాంగ్రెస్ హయాంలో మనషి చనిపోతే కనీసం స్నానం చేసేందుకు కూడా కరెంటు లేకుండాపాయే. కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, ఎండిన చెర్లతో ఊర్లను వల్లకాడు చేసి మళ్లీ ఒక్క అవకాశమంటూ ముందుకు వస్తున్నారని, వారికి మళ్లా ఒక్క అవకాశం ఇచ్చి తప్పు చేస్తే 50ఏండ్లు వెనక్కి వెళ్తామన్నారు. కరెంటు ఉంటలేదని మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డితో సహా నేతలంతా కరెంటు వైర్లు పట్టుకుంటే వస్తుందో లేదో తెలుస్తుందని, రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. రాహుల్, రేవంత్‌లకు ఎద్దు తెలువది, ఎవుసం తెలువది.. క్లబ్బులు, పబ్బులు మాత్రమే తెలుసు... రైతుబంధు దుబారా అని ఒకడు.. మూడు గంటల కరెంటు చాలని ఇంకొకడు, ధరణి వద్దంటూ మరొకడు మాట్లాడుతున్నారని, కొత్త సీసాలో పాత సారా తప్ప కాంగ్రెస్‌తో అయ్యేది లేదు పోయేది లేదన్నారు. వేయి ఓట్లతో కిందా మీద పడి గెలిచిన రఘునందన్‌రావు ఒర్రుడు తప్ప చేసిందేమిటని, ప్రత్యేక నిధులేవి అని ప్రశ్నించారు. ఓటర్లను అంగడి సరుకుగా చూస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రభాకర్‌రెడ్డికి అండగా ఒక వైపు నేను, మరో వైపు హరీష్‌రావులు అన్నదమ్ముల్లా ఉంటామని, దుబ్బాక సమగ్రాభివృద్ధికి సహాయపడుతామన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, కూర రఘోత్తంరెడ్డి, రణం శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణశర్మ, తోట కమలాకర్‌రెడ్డి, తీపిరెడ్డి మహేష్‌రెడ్డి, చేపూరి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంగుల రిజిస్ట్రేషన్‌లన్నీ రద్దు చేయాలి

కరీంనగర్ కలెక్టరేట్, నవంబర్ 21 (మనం న్యూస్): మంత్రి గంగుల కమలాకర్‌కు దమ్ముంటే ఆయన కబ్జా చేసిన భూమి వక్ఫ్‌బోర్డుడి కాదని నిరిపిస్తావా..? వక్ఫ్ బోర్డు ఆస్తుల ఆక్రమణపై బహిరంగ విచారణకు సిద్ధమా అని అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, ముస్లిం జెఎసి జిల్లా చైర్మన్ మొహసిన్ అహ్మద్ ఖాన్ సవాల్ విసిరారు. 15 సంవత్సరాల పదవీకాలంలో ముస్లింలను అణచివేసిన కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ప్రస్తుత ఎన్నికల్లో ఓట్ల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీ తరపున పోటీ చేసేందుకు ముస్లింలకు అవకాశం కల్పించని గంగుల ప్రస్తుతం ముస్లిం నామస్మరణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగుల కమలాకర్ పదవీకాలంలో మున్నూరు కాపులకు ఇచ్చిన ప్రాధాన్యత మరే సామాజిక వర్గానికి ఇవ్వలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష పదవితో పాటు, డిప్యూటీ మేయర్ పదవి తన కులస్తులతో భర్తీ చేసుకున్నారని విమర్శించారు. కనీసం కరీంనగర్ పట్టణంలో బీఆర్ఎస్‌కు ఒక ముస్లిం కార్పొరేటర్ దిక్కు లేడని ఆరోపించారు. అర్బన్ బ్యాంక్ పాలకవర్గ అడ్ హక్ కమిటీలోను మున్నూరు కాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తన కుల పిచ్చి చాటుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.

వక్ఫ్ భూములపై చర్చలకు సిద్ధమా..?

కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలోని 122, 126, 129, 171, 154 సర్వే నెంబర్లలోని ఈద్గా ఖతీఫ్ ల్యాండ్ 34 ఎకరాలను తప్పుడు ధృవీకరణ పత్రాలతో మంత్రి గంగుల కమలాకర్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మొహిసిన్ అహ్మద్ ఖాన్ ఆరోపించారు. ఈ స్థలం వక్ఫ్‌బోర్డు పేరిట ఉన్నందున, సంబంధిత గెజిట్ నుండి దీనిని తొలగించి తన పేరిట మార్పు చేయాలని మంత్రి 2014లో పిటిషన్ డబ్ల్యుపి నంబర్ 29691 ద్వారా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఈ 34 ఎకరాల స్థలం వక్ఫ్ బోర్డుకు చెందినది అయినందున, సంబంధిత ఆస్తిని వక్ఫ్ బోర్డుకు దఖలు పరిచి గంగుల పేరిట ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ వక్ఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కరీంనగర్ ఆర్డీఓకు లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. లేఖ రాసిన అనంతరం అక్రమంగా సంపాదించిన ఆస్తిని కాపాడుకునేందుకు మంత్రి గంగుల 2021లో పిటిషన్ డబ్ల్యు నంబర్ 3749 ద్వారా హైకోర్టును మరో మారు ఆశ్రయించారని చెప్పారు. తన పేరిట ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేయవద్దని, దానిని అలాగే కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారన్నారు. బాధ్యతాయుతమైన మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం రాజ్యాంగంపై ఆయన చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించడమే అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ కు దమ్ముంటే ఖాజీపూర్ గ్రామంలోని 34ఎకరాల స్థలం వక్ఫ్ బోర్డుకు సంబంధించింది కాదని నిరూపించాలని డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, గంగుల సమయం, తేదీ చెబితే కరీంనగర్ లోని ఏ మసీదు వద్దనైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు. రేకుర్తిలో నిరుపేద ముస్లింలకు చెందిన 35 గృహాలను మంత్రి ప్రోద్బలంతో ఆయన అనుచరులు బుల్ డోజర్లతో కూల్చివేశారని, వారికి నిలువ నీడ లేకుండా చేశారని ఆరోపించారు. రేకుర్తి బాధితులందరికీ పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 15 సంవత్సరాలుగా మంత్రి గంగుల ముస్లిం సమాజాన్ని అణిచివేశారని, ప్రస్తుతం ఆయనను అణగతొక్కడానికి కరీంనగర్ ముస్లింలు సిద్ధంగా ఉన్నారని, దీనికి ఈనెల 30వ తేదీన ముహూర్తంగా నిర్ణయించారని వ్యాఖ్యానించారు.

నిరంజన్‌కు వందల ఎకరాలు ఎక్కడివి?

వనపర్తి, నవంబర్ 21 (మనం న్యూస్): గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటకు మాత్రమే నిధులు కేటాయించారని, వెనుకబడిన పాలుమూరును సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వనపర్తిలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలమూరు బిడ్డకు నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలని, ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందన్నారు. కెసిఆర్ సొంతూరు చింతమడకలో గుడి, బడి కట్టింది కూడా కాంగ్రెస్సే అని దుయ్యబట్టారు. తొమ్మిదేళ్లలో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, తొమ్మిదేళ్లలో కెసిఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడిందన్నారు. కెసిఆర్ కుటుంబం కలలు మాత

హామీల అమలులో బిఆర్ఎస్ విఫలం

- మాయమాటలతో గద్దెనెక్కిన రఘునందన్‌రావు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీల అమలు
- ఓటుతో బిఆర్ఎస్, బీజేపిలకు బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 21, (మనం న్యూస్): బిఆర్ఎస్ బీజేపి పార్టీల మాటలు దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి అల్మాస్‌పూర్, మాదన్నపేట, గుర్రాలపల్లి, బేగంపేట, భూంపల్లి, రుద్రారం, ఖాజీపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ ఎక్కడో ఒక చోట ఇచ్చి రాష్ట్రమంతటా ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో నాయకులు అవినీతిలో మునిగిపోయి కాంట్రాక్ట్‌లకు కక్కుర్తిపడి ప్రజల సొమ్ము కాజేశారన్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం నిత్యావసర ధరలతోపాటు, ఇంధన ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. గత ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఇప్పటికైనా దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటుతో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేసి న్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ గెలవగానే రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణ మాఫీ, ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయల కానుకతోపాటు తులం బంగారం వంటి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో, బోనాలతో చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట స్వామి, అక్కపల్లి బాల్‌నర్సు, అశోక్, వెంకట్‌రెడ్డితోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సంస్కారం కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్

- ఆరడుగులోడు ఏమీ పీకలేడు... పొట్టోడు ఏం పీకుతాడు
- కేటీఆర్‌కు తగిన బుద్ధి చెప్తాం
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక/చేగుంట, నవంబర్ 21, (మనం న్యూస్): సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్‌కు త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని దుబ్బాక ఎమ్మెల్యే, బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు మండిపడ్డారు. మంగళవారం చేగుంట మండల కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మంత్రి కేటీఆర్‌పై ఫైర్ అయ్యారు. దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న తనపై సంస్కారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడున్నాడని ప్రశ్నించారు. అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుగుతూ, బాసాండ్లు తోముకునే నువ్వు తండ్రి పేరు చెప్పుకొని గెలిచావని ఎద్దేవా చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడిన భాష సరికాదని, తనకు తల్లిదండ్రులు మంచి సంస్కారం నేర్పించారని, కానీ కేటీఆర్ వాడిన పదజాలాన్ని బట్టి ఇప్పుడు తాను కూడా మాట్లాడాల్సి వస్తుందన్నారు. 2001 నుండి 2007 ఉద్యమ సమయంలో లేని కేటీఆర్ ఉద్యమంలో పాల్గొన్న తనపై అవాకులు చవాకులు మాట్లాడడం తన సంస్కారానికి నిదర్శనమన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ ఇప్పుడు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. నీచమైన భాష మాట్లాడే మీ సంస్కారం దుబ్బాక ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా ఆరడుగుల బుల్లెట్ అంటూ వచ్చినోడు ఏమీ పీకలేడని మండిపడ్డారు. ఎన్నికలో నాపై సంస్కారం లేకుండా మాట్లాడిన పొట్టాడా నువ్వు ఏమీ పీకలేవని ధ్వజమెత్తారు. ఉప ఎన్నకల సందర్భంగా తన మేనిఫెస్టో చూచస్తూ ఉద్యోగ భృతి ఇవ్వలేదని పేర్కొన్న నువ్వు 2018 ఉప ఎన్నికల సందర్భంగా మీ అయ్య నవ్వు రాసిన మేనిఫెస్టో అమలు చేశారా అని ప్రశ్నించారు. ఎన్నిక కమీషన్‌కు సమర్పించిన మేనిఫెస్టోలో నిరుద్యోగులకు 3016ల నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కొనసాగింపు, ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల వరకు డబ్బు ఇస్తామన్న హామీలు నెరవేర్చలేదని, అలాంటి మీరు నన్ను ప్రశ్నించే హక్కులేదని మండిపడ్డారు. దుబ్బాక ఎన్నికల్లో గెలిచి నా సత్తా చూపెడుతానని, నువ్వు, మీ అయ్య ఇంటికి పోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపి సీనియర్ నాయకులు తీగల భూమలింగం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్, సీనియర్ నాయకులు వెంగళరావు, నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, మాజీ ఎంపిపి పాండు, మాజీ ఏఎంసి చైర్మన్ సుజాత, మహిళా మోర్చ అధ్యక్షురాలు లావణ్య, మాజీ సర్పంచ్‌లు నాగభూషణం, రఘువీరారావు, యువమోర్చ మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఓబిసి కార్యవర్గ సభ్యులు గణేష్, మాజీ ఎంపిటిసి హరిశంకర్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల శాఖ అధ్యక్షులు గిరి గౌడ్, ఉప సర్పంచ్‌లు రామచంద్రం, సీనియర్ నాయకులు బిక్షపతి, యాదగిరి, సాయిబాబా పాల్గొన్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం

- ప్రజా నాయకునికే మా ఓటు అంటున్న ప్రజలు

సిద్దిపేట, నవంబర్ 21, (మనం న్యూస్ ప్రతినిధి): ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడే నాయకునికే మా ఓటు అంటూ బిఆర్ఎస్ పార్టీకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంగళవారం సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 6, 7 వార్డులలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు వార్డు కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన పథకాలను, భవిష్యత్తులో అమలు చేయబోయే కార్యక్రమాల వివరాలను వివరిస్తూ ప్రజలకు వివరించారు. అనంతరం రాజనర్సు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉండి ఏ సమయంలోనైనా ఆదుకునే నాయకుడు హరీష్‌రావుకు ఓటేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పట్టణాలు అభివృద్ధి చెందాయని, సిద్దిపేట దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ అమలు చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, వడ్లకొండ సాయికుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

- ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

సిద్దిపేట, నవంబర్ 21, (మనం న్యూస్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని త్రీ టౌన్ సిఐ భానుప్రకాష్ అన్నారు. సిపి ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిసినగండ్ల, మర్పడగ, దుద్దెడ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 67100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు, అభ్యర్థులు ప్రలోభ పెట్టినా భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

శబరిమలై స్వాములకు ఆర్టీసి అద్దె బస్సులు

సిద్దిపేట రూరల్, నవంబర్ 21, (మనం న్యూస్): సిద్దిపేట పరిసర ప్రాంతాల నుండి శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు సిద్దిపేట డిపో నుండి ప్రత్యేక అధునాతన సౌకర్యవంతమైన సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను అద్దె ప్రాతిపదికన అతి తక్కువ ఛార్జీలతో అందించడం జరుగుతుందని సిద్దిపేట ఆర్టీసి డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారులకు అవసరాల నిమిత్తం సౌకర్యవంతంగా ఉండే విధంగా బస్సుల్లో తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. మార్గమధ్యంలో అన్ని తీర్థ స్థలాలు దర్శించుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప స్వామి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా మత్స్యకార దినోత్సవం

మిరుదొడ్డి, నవంబర్ 21, (మనం న్యూస్): ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్, బాగులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం చేపపిల్లలను ఉచితంగా అందజేయడం వల్ల కార్మికులకు ఉపాధి లభించిందన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి, ధర్మారం ముదిరాజ్ సంఘ సభ్యులు, మత్స్యకారులు ఉన్నారు.

సకల సౌకర్యాలతో ముదిరాజ్ ఫంక్షన్ హాల్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 21, (మనం న్యూస్): సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని టిహెచ్ఆర్ నగర్‌లో నిర్మించిన ముదిరాజ్ కన్వెన్షన్ ఏసి ఫంక్షన్ హాల్ సకల సౌకర్యాలతో అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఫంక్షన్ హాల్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు తుపాకుల బాల్‌రంగం తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా ముదిరాజ్‌లకు సబ్సిడీపై 50 శాతం తగ్గింపుతో కేవలంరూ.35 వేలకే శుభకార్యాలకు కిరాయికి ఇవ్వబడుతుందన్నారు. మిగతా వారికి ఇతర ఫంక్షన్ హాల్‌లతో పోల్చుకుంటే అతి తక్కువ ధరకు కిరాయికి ఇవ్వబడుతుందని, ఇట్టి అవకాశాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు ఎకరాల్లో ఏడు కోట్లతో విశాలమైన పారికంగ్ సదుపాయాలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు బాల్‌రంగం, ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశం, కార్యదర్శి ధర్మ ముదిరాజ్ క్యాషియర్ పిల్లి నారాయణ, సభ్యులు సిద్ధి రాములు, సంతోష్‌కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు ఏదుల నర్సింలు, వెంకన్న పాల్గొన్నారు.

దుబ్బాక గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే

- కేటీఆర్ రోడ్ షోకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మిరుదొడ్డి, నవంబర్ 21, (మనం న్యూస్): దుబ్బాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మిరుదొడ్డి, అక్బర్‌పేట మండల శ్రేణులు అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ కేటీఆర్ రోడ్ షో సందర్భంగా మిరుదొడ్డి, అక్బర్‌పేట మండలాల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపి ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. గత ఉప ఎన్నికతోనే దుబ్బాక నియోజకవర్గ ప్రజలు మోసపోవడం జరిగిందన్నారు. కాంగ్రస్, బీజేపి నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మవద్దని సూచించారు. కేవలం ప్రతిపక్ష నాయకులు వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో కుంభకోణాలు, రాష్ట్రం మొత్తం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు నేటికీ నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఇప్పటికే గ్రామాల్లో తిరుగుతుంటే మా మద్దతు బిఆర్ఎస్‌కే అంటూ ప్రజలు చెప్తున్నారన్నారు. ఈనెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాలతోపాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఒక్కరోజు వర్క్‌షాప్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 21, (మనం న్యూస్): సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రీసెంట్ ఫ్రెండ్స్ ఇన్ సిగ్నల్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్ యూజింగ్ మ్యాట్ ల్యాబ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి. రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు కెరియర్‌కు ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నిక్, సిగ్నల్ అంశాలపై అవగాహన నిర్వహించామన్నారు. మ్యాట్ ల్యాబ్ అనేక అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడానికి, పరీక్షించడానికి అనువైన కంప్యూటింగ్ ప్లాట్ ఫారం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ రమణ, డాక్టర్ మల్లేశం, పరశురాములు, శ్రీనివాస్, రేణుక, రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్

మిరుదొడ్డి, నవంబర్ 21, (మనం న్యూస్): ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ అన్నారు. మంగళవారం ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రాజమల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భూపాల్, ప్రశాంత్, ప్రవీణ్, శ్రీనివాస్, పోచయ్య, రమేష్, లోకేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

మిరుదొడ్డి, నవంబర్ 21, (మనం న్యూస్): విద్యుత్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల పరి ధిలోని భూంపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుం ది. భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం భూంపల్లి కి చెందిన బక్కి రాములు (50) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తన బర్రెలను తీసుకువెళ్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ నుండి బోరుబావికి వెళ్లే త్రీఫేస్ కరెంటు వైరు తెగి కింద పడడంతో వైరు కాలికి తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బాగు శ్రీకాంత్ యాదవ్

నంగునూరు, నవంబర్ 21, (మనం న్యూస్): నంగునూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాగు శ్రీకాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపికృష్ణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి. వాహబ్‌ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని మంగళవారం శ్రీకాంత్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సైనికునిలా పని చేయాలని, కాంగ్రెస్ గెలుపులో కీలక భూమిక పోషించాలన్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన వారికి, ఇందుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎనగందుల యాదగిరి, చెలికాని యాదగిరి, గాండ్ల రమేష్, రంగు అశోక్ గౌడ్, సాదుల పవన్, దాసరి కిషన్, అనరాజు నాగరాజు, దేవులపల్లి రాజు, జాప తిరుపతి, విక్రమ్‌రెడ్డి, దేవులపల్లి చింటు, గౌరబోయిన రాజు, దేవులపల్లి శ్రీకాంత్, శ్రీశైలంలు పాల్గొన్నారు.

కెసిఆర్‌కు ముగ్గురు తానే దారులు

- తానే అంటే తందానా అంటారు
- 200 కోట్లు ఖర్చు చేసి నాపై ఎమ్మెల్సీగా గెలిచాడు పల్లా రాజేశ్వర్ రెడ్డి
- ఇందిర 30 వేల మెజార్టీతో గెలుస్తుంది
- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మల్లన్న

స్టేషన్గన్పూర్, నవంబర్ 21, మనం న్యూస్ : స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన ఎంతమంది సన్నాసులు వచ్చి మాట్లాడిన కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర 30 వేల మెజార్టీతో గెలుస్తుందని మల్లన్న టీం ఎప్పుడో ఈ నియోజకవర్గంలో సర్వే నిర్వహించామని ఆ సర్వేలో తేలింది ఇందిర గెలిపియ్యనని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న అన్నారు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఇంద్ర ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. గన్పూర్ బస్టాండ్ నుండి శివాజీ సెంటర్ వరకు రెడీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పని అయిపోయిందని ఇక్కడ ముగ్గురు తానేదారులు ఆయన పక్కన ఉన్నారని కడియం శ్రీహరి ఎర్రబెల్లి దయాకర్ రావు పల్లా రాజేశ్వర్ రెడ్డి లు తానే అంటే వారు తందానా అంటారని నాపైన గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో 200 కోట్లు ఖర్చు చేసి ఎమ్మెల్సీగా గెలుపొందాడని ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆయన ఏమి చేశాడో యువతకు తెలుసునని తీవ్రంగా విమర్శించారు. నిన్ననే ఇక్కడ సభ భారత రాష్ట్ర సమితి వారు నిర్వహించారు. అయితే ఆ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన చంద్రశేఖర రావు అనే సన్నాసి వచ్చి అనేక వాగ్దానాలు చేశారు. అయితే ఆ వాగ్దానాలు అమలైతాయని విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన కడియం శ్రీహరి డిగ్రీ కళాశాలను కూడా తేలేకపోయాడని వంద పడకల ఆసుపత్రి, లెదర్ పార్కు ఇప్పటివరకు సరి చేయని ఈయనే ఈ సారి గెలిపిస్తే నేను బాగు చేస్తానని ఈయన అనడం ఆయన దానికి ఇది చిన్న పనే అనడం విడ్డూరంగా ఉందంటూ హేళన చేశారు. కురుమలకు గొర్లిస్తానని యువతకు ఉద్యోగాలు ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇలా అనేక వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఒక్కొక్కరి నెత్తి మీద 1, 50,000 భారం మాత్రం వేశాడని ఆయన అన్నారు. తప్పకుండా స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ఇందిర ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓడిపోతామనే భయంతోటి కడియం శ్రీహరి నక్కజిత్తులు వేస్తున్నాడని ఈ జిత్తులు పనికిరానివని తప్పకుండా ఈ నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని ఇదివరకు ఈ నియోజకవర్గంలో మగవారు ఎన్నోసార్లు గెలిచారని ఈసారి కాంగ్రెస్ పార్టీ నాకు మహిళకు అవకాశం ఇచ్చారని తప్పకుండా మహిళలు పెద్ద ఎత్తున నాకు ఓట్లు వేయాలని అన్నలు, తమ్ముళ్లు అక్కలు, చెల్లెలు అందరూ ఒక ఆడపడుచు లాగా నన్ను ఆదరించాలని స్టేషన్ ఘన్పూర్లో జెండాను ఎగురవేయాలని ఆమె కోరారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకు వెళ్లాలంటే తప్పకుండా కార్యకర్తలు ప్రశ్నించే పని చేయాలని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఘనవిజయంతో గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానం చేశారు. ఈ సభలో జనగామ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డిజడ్పిటిసి మారపాక రవి, మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సిరీస్ రెడ్డి, ఎంపీటీసీ దయాకర్, వెంకటేశ్వర రెడ్డి, నాగన్న, కోరుకొప్పుల మహేందర్, నీల వెంకటేశ్వర్లు. మల్లేశం, కష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి, చెవుల యాదగిరి, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య లతోపాటు గన్పూర్ శివునిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

- 6 గ్యారంటీ పథకాల్లో స్త్రీ సంక్షేమానికి పెద్దపీట
- పొన్నం ప్రచార కార్యక్రమంలో కర్ణాటక మంత్రి నాగేంద్ర

భీమదేవరపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటక రాష్ట్ర తరహాలో తెలంగాణలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కర్ణాటక యూత్ ఎంపవర్మెంట్, స్పోర్ట్స్ అండ్ ఎస్టీ వెల్ఫేర్ మంత్రి బి. నాగేంద్ర అన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మంగళవారం భీమదేవరపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లిలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాగేంద్ర మాట్లాడుతూ కర్ణాటకలో ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హ మీలను అధికారం లోకి రాగానే నెరవేర్చమని, ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వెంటనే ఆరు గ్యారెంటిల్ అమలు చేస్తామని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో స్త్రీల సంక్షేమా నికి పెద్ద పీట వేసిందని అన్నారు. పాపులర్ లీడర్ అయిన మాజీ ఎంపీ పున్నమి ప్రభాకర్ ను హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తాడని మంత్రి అ న్నారు. పొన్నం ప్రచార కార్యక్రమంలో మంత్రి తో పాటుగా ఏఐసిసి సెక్రెటరీ క్రిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ ఇంచార్జి గోపీనాథ్ ఫలనీ అప్పన్, పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, భీమదేవరపల్లి మండల అ.ధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, సిపిఐ జిల్లా అధ్యక్షులు కర్రె బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ మధు సూదన్ రెడ్డి, నాయకులు మాజీ ఎంపిపి అశోక్ ముఖర్జీ, మాజీ మండలాధ్యక్షులు లక్ష్మా రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, కొలు గూరి రాజు, ఆదరి రవి, కోలుగూరి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, రిటైర్డ్ డిఎస్పి రాజిరెడ్డి, గజ్జి వీరయ్య, సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి కొప్పూర్ కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

భీమదేవరపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి కొప్పూర్ విశ్వనాథ కాలనీలలో పొన్నం ప్రభాకర్ గడప గడపకు ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి లో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో యువకులు పొన్నంకు ఘన స్వాగతం పలికారు. భీమదేవరపల్లి కి చెందిన పచ్చు నూరి కర్ణాకర్ అతనితో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉదయం ఎర్రబల్లి, ముస్తాపూర్, ముత్తారం గ్రామాలలో ప్రచారం నిర్వహించగా భారీ ఎత్తున చేరికలు జరిగాయి. భీమదేవరపల్లి గౌడ సంఘానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి కరుణాకర్ (కడ్డీ), ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు పొన్నంకు స్వాగతం పలికి పార్టీలో చేరారు.

బిఆర్ఎస్ పార్టీకి 10 వేల బహుకరణ

బచ్చన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టి ఫండ్ కు ఎలక్షన్ ల ఖర్చులకు 10 వేల రూపాయలను అందించారు. మండల కేంద్రానికి చెందిన జిల్లా రాజయ్య మంగళవారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటా ప్రచారంలో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఐవియేఫ్ జిల్లా ప్రసిడెంట్ జిల్లా సందీప్ కుమార్ ఇంటిని దర్శించగా బిఆర్ఎస్ మీద వున్న అభిమానంతో రాజేశ్వర్ రెడ్డికి తన తండ్రి జిల్లా రాజయ్య చేతుల మీదగా ప్రచార ఖర్చుల కోసం 10 వేలు అందించి అభిమాన్ని చాటుకున్నారు.

వివేక్ వెంకటస్వామిపై ఐటి, ఈడి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్

కాటారం, నవంబర్ 21, మనం న్యూస్ : దళిత పారిశ్రామిక వేత్త కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఇండ్ల పై ఐటి ఈడి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాటారంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతామని ఓటమిని జీర్ణించుకోలేక దళిత పారిశ్రామిక వేత్త డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఇండ్ల పై వారిముఖ్య అనుచరుల ఇళ్లపై ఏకకాలంలో ఐటి దాడులను చేయించడం శోచనీయం అని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్నిడి మాండ్ చేశారు.ఇకనైనా ప్రభుత్వం ఇలాంటి పనికి మాలిన చర్యలకు పాల్పడితే దళిత బహుజన సమాజం చూస్తూ ఊరు కోం అని రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు బుర్రి శివరాజు, దాసరి రమేష్, వావిళ్ళ రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటను సుందర నగరంగా తీర్చిదిద్దుతా

- తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ దే విజయం పల్లా రాజేశ్వర్ రెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 21 మనం న్యూస్ : నన్ను గెలిపిస్తే బచ్చన్నపేటను సుందర నగరంగా తీర్చి దిద్దుతానని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట పేట, గోపాల్ నగర్, ఆలింపురం, వి ఎస్ఆర్ నగర్, కట్కూర్, బండనాగారం గ్రామాల ఇంటింటా ప్రచారంలో బాగంగా రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ముచ్చటగా మూడోసారి గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే నని పేద ప్రజలకు అండగా గులాబీ జెండా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో గుజరాత్ నుంచి అమిత్ షా ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ, అమెరికా నుంచి ప్రియాంక గాంధీ, దొంగ నోట్ల దొంగ రేవంత్ రెడ్డి ఎందరు వచ్చి ఈ ప్రాంతంలో ప్రచారం చేసినా గెలిచేది బిఆర్ఎస్ యే నని తెలంగాణ రియల్ హీరో సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏ ప్రాంతానికి వెళ్లినా అన్ని వర్గాల ప్రజలు ఎదురొచ్చి ఘన స్వాగతం పలుకు తున్నారు. ప్రచారంలో పల్లా మహిళల కోలాటాలు, కళాకారులతో ఆడుతూ కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. కాంగ్రెసోళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, 24 గంటల కరెంటు కావాల్నా, మూడ గంట కరెంటు కావాల్నా ప్రజలారా ఒక్కసారి మిరే ఆలోచించాలన్నారు. ఎన్నికల సమయంలో కనబడుతున్న కాంగ్రెస్ నాయకులు కథలు చెబితే నమ్మవద్దని నమ్మితే తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కుంటు పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అసత్యపు వాగ్దానాలు బీఆర్ఎస్ పై అసత్యపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పట్ల ప్రజలకు నమ్మకం విశ్వాసం లేదని అన్నారు. కాంగ్రెస్ వైఫల్య హామీలు ప్రజలు విశ్వసించ లేరని అన్నారు. రేవంత్ రెడ్డి దొంగ నోట్లతో దొరికిన దొంగ టిక్కెట్లు అమ్ముకున్నాడని రేవంత్ రెడ్డి డ్రామాలు కాంగ్రెస్ కల్లబోల్లి ఏడుపులు ఎవరు నమ్మరని అన్నారు. 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో అభివద్ధి సంక్షేమంతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి చేసిన ఘనత కేసిఆర్దేనని అన్నారు. రోజురోజుకు ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని కేసీఆర్ అభివద్ధి సంక్షేమ పథకాలే విజయ తీరాలకు ప్రజలు ముందుకు తీసుకుపోతారని అన్నారు. అందుకోసమే ఈ రెండు రోజుల సమయం లోనే బచ్చన్నపేట మండలంలో జనగామ పట్టణంలో వివిధ పార్టీల నుండి 2000 పైగా కార్యకర్తలు చేరారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఊసరవెల్లి రంగులు మార్చే విధంగా రోజుకో పార్టీ లు మార్చే కొమ్మూరి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థంకాని అయోమయ పరిస్థితి ఆయనదని అలాంటి ఆయనకు ఓటు వేసి మోసపోకూడదని, వేస్తే శూన్యం తప్ప ఏది ఉండదన్నారు. బచ్చన్నపేట అతిథి గహం ఎకరం జాగాలో సుందరంగా అతిథి గహం ఏర్పాటుచేయడం, ఓపెన్ జిమ్, కళ్యాణమండపం, చౌరస్తాకు ఎటు రెండు కిలోమీటర్లు హైమాక్స్ లైట్లు, ఏర్పాటు , కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు గెలిచిన ఏడాదిలోపే అభివద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు, యువకులు భారీగా చేరుతున్నారు. ఎన్నికలు మొత్తం ఏకపక్షంగా పోతుందని, ప్రజలందరూ కేసిఆర్ ఇంతకు ముందు చేసిన అనేక విషయాలు ప్రస్తవిస్తున్నారు. మ్యానిఫెస్టో పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు చేయలేదని, కాబట్టే వాళ్ళ మీద ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ఇంతకు ముందు రూ.2 వందలు ఉన్న పింఛన్ రూ.2 వేలకు సీఎం కెసిఆర్ చేశాడని, అలాంటి పింఛన్ ను కేసీఆర్ రూ. 5 వేలు పెంచబోతున్నారని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ.3 వేల పింఛన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. వచ్చే నెల నుంచి రూ.4 వందలకే గ్యాస్ బండ వస్తుందని. ఇలా పింఛన్, గ్యాస్, సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ సారే ఇస్తున్నారు. ఇయ్యాల ఇక్కడున్న దళితులు, అన్నదాతలు, పేద ఆర్థికాభివద్ధి కోసం సీఎం కేసీఆర్ కష్టి చేస్తున్నారనీ పేర్కొన్నారు. ఇవ్వా కాంగ్రెస్ చేసే అసత్య ప్రచారంను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడ్డి, ఎంపీపీ నాగజ్యోతి కష్ణంరాజు, నాయకులు బోడిగం చంద్రారెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, ముక్కెర తిరుపతిరెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, ఈదుల కంటి ప్రతాపరెడ్డి, షబ్బీర్ అహ్మద్, నరేందర్, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, లక్ష్మణ్, సాగర్ గౌడ్, అజీమ్, మద్దికుంట రాధారెడ్డి, పిన్నింటి కావ్య రెడ్డి, ఖలీల బేగం ఆజామ్, పర్వతం మధు ప్రసాద్, గుర్రపు నరేష్, నరేడ్ల బాల్ రెడ్డి, అంబదాస్, నరసింహులు, కోనేటి స్వామి, చవాన్ నరేష్, కాలియా చిట్టిబాబు, ముసిని సునీత రాజు గౌడ్, శ్రీనివాస్, శ్రీశైలం, శివరాత్రి కవిత రాజనర్సిములు, బుస రాజు రవి, మహిళలు బూత్ కమిటీ నాయకులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

బిసికుల సంఘాల శంఖారావం బహుజన బిడ్డ మాదన్నకే మద్దతు

కాటారం, నవంబర్ 21, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బిసి బిడ్డ పుట్ట మధూకర్ ను మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో గెలిపించుకుందామని మంగళవారం కాటారం డివిజన్ బిసి నాయకులు ప్రజలను కోరారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో సంఖ్యాపరంగా మెజార్టీగా ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలను కేవలం ఓటర్ యంత్రాలుగా భావిస్తున్న అగ్ర వర్ణ నాయకులకు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు కాటారం డివిజన్లోని అన్ని కుల సంఘాలు పుట్ట మధన్న కు మద్దతు తెలుపుతూ ఐక్యత రాగం వినిపించాయి. కాటారం సర్పంచ్ తోట రాధమ్మ,ఎంపిటిసి తోట జనార్దన్ అధ్యక్షతన కాటారం డివిజన్ బిసి జేఏసి ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో బీసీలందరూ రాజ్యాధికారమే జీవితాశయంగా పనిచేయాలని ఓటు ద్వారానే ఇది సాధ్యమని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధు ను గెలిపించుకోవాలని బహుజనసేవ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు వాసుకే యాదవ్, బిసి జిల్లా సంఘాల బాధ్యులు నల్లబెల్లి శంకర్,విజ్ఞగిరి సమ్మయ్య, కాటారం డివిజన్ బీసీ జేఏసి కన్వీనర్ నిడిగొండ మైనర్ బాబు, ఆర్గనైజర్ స్వామి యాదవ్, డివిజన్ బిసి సీనియర్ నాయకులు డబ్బేట రాజేష్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని బీసీ కుల సంఘాల మద్దతుతోనే బహుజన నాయకుడు పుట్ట మధన్న గెలుపు సాధ్యమని కాటారం కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో అలంకరించి బీసీ వాదాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని బహుజన బీసీ కుల సంఘాల నాయకులు వంగల జనార్ధన్, ఆత్కురి బాలరాజ్, తోట వెంకటేశ్వర్లు, నిడిగొండ చెన్నకేశవ్, గట్ల రవి, కాటారపు రాజమౌళి, చంద శ్రీనివాస్, గడ్డం చంద్రయ్య, కోటేష్, నర్సయ్య, రాజబాపు, అమత సంతోష్, ముక్కెర పున్నం, అరికెల రాంబాబు, బద్రపు సమ్మయ్య, బ్రహ్మచారి, రాంబాబు, చంద్రశేఖర్, రవి, రాజ్ కుమార్, ప్రసాద్, చల్ల కుమార స్వామి, చంటి మల్లేష్, నూకల రాజ్, వేల్పుల రమేశ్, చకినాల రాజయ్య, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

- పూలమాల వేసి నివాళులర్పించిన సింగపురం ఇందిర, తీన్మార్ మల్లన్న

స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 21, మనం న్యూస్ : తీన్మార్ మల్లన్నకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మంగళవారం స్టేషన్ ఘన్పూర్ లో ఘన స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు. అనంతరం బస్టాండ్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది.

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించిన భవానీ రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 21, మనం న్యూస్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల్ మండలం చిత్తపూర్ గ్రామంలో మల్రెడ్డి రంగారెడ్డి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను వివరిస్తూ మహిళలకు ప్రాముఖ్యతను ఇచ్చే మహాలక్ష్మి పథకంలో భాగమైన ఉచిత బస్ ప్రయాణం గురించి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ - మరికంటి భవానీ రెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి వివరించారు.

రఘునాథపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం చేసిన సింగపురం ఇందిర

రఘునాథపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ : రఘునాథపల్లి మండల లోని అశ్వరావుపల్లి గ్రామ పరిధిలోని వీరారెడ్డి తండ, కోమల్ల గ్రామ పరిధి చింతలగూడెం లోనీ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షుడు, ఎంపీపీ స్థానిక ఎంపిటిసిలు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజుల మద్దతు బీఆర్ఎస్‌కే..!

- రేపు తాండూరుకు కాసాని జ్ఞానేశ్వర్ రాక
- మూడో సారి సర్కారు, రెండోసారి పైలెట్కు సపోర్టు
- ముదిరాజ్ మహాసభల జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్

వికారాబాద్, ఆగస్టు 21, మనం ప్రతినిధి : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకే ముదిరాజ్ల మద్దతు ఉంటుందని ముదిరాజ్ మహాసభల జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ అన్నారు. మంగళవారం తాండూరుకు వచ్చిన ఆయన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో మీడియాతో మాట్లాడారు. తాండూరులో నిర్వహించిన ముదిరాజ్ల ఆత్మీయ సమ్మేళనానికి వ్యక్తిగత కారణాల వల్ల హాజరుకాలేకపోయామని తెలిపారు. తాండూరులో రెండో సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పైలెట్ రోహిత్ రెడ్డికి గతంలో కాసాని జ్ఞానేశ్వర్ స్థాపించిన మన పార్టీ ద్వారా అవకాశం ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ లకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ముదిరాజ్, బీసీ, సబ్బండ వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఎన్నికల తరువాత బీసీ సబ్బండ వర్గాలకు అన్యాయం జరగకుండా ముదిరాజ్ లను బీసీ డీ నుంచి ఏ లోకి మార్చే విధంగా కృషి చేస్తామని సీఎం కేసీఆర్ భరోసా అందించారని తెలిపారు. ముదిరాజ్ ల డిమాండ్లను సాధించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ సహకారం ఉంటుందన్నారు. అందుకనే రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల్లో కీలకంగా నిలిచే ముదిరాజ్ మద్దతు బీఆర్ఎస్‌కు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తాండూరులో ముదిరాజ్లు, బీసీ సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న పైలెట్ రోహిత్ రెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు ముదిరాజ్ ల మద్దతు ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ లకు ఒక్క సీటు కూడ ఇవ్వలేదని ఇతర పార్టీలు చేస్తున్న ఆరోపణలు కొట్టిపారేశారు. కొన్ని చోట్ల అనివార్య కారణాల వల్ల అభ్యర్థులు దూరం కావడం జరిగిందన్నారు. వచ్చే మున్సిపల్, కార్పోరేట్, ఇతర ఎన్నికల్లో ముదిరాజ్ లకు ప్రాధాన్యమివ్వడం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది

- మంత్రి మహేందర్ రెడ్డి
- బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

కోడంగల్, నవంబర్ 21, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం లోని హకీంపేట, పోలేపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నంనరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈసందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నంమహెందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని, బిజెపి ఉనికి కోల్పోయిందని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదని, ఇక కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్న ఆరు గ్యారంటలకు దిక్కెక్కడ ఉందని ఎద్దేవా చేశారు. కోడంగల్ లో 25 ఏళ్ళుగా గురునాథ్ రెడ్డి, 10 ఏళ్ళు రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేసారని వాపోయారు. మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని, గద్దెనెక్కడం తప్ప కోడంగల్ ప్రజలకు గురునాథ్ రెడ్డి, రేవంత్ రెడ్డి లు ఒరగబెట్టిందేం లేదన్నారు... కోడంగల్ ప్రజలకు కన్నీరు మిగిల్చారనీ ఆవేదన వ్యక్తంచేశారు.... దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలు తీసుకువచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారనీ గుర్తుచేశారు..... ఎమ్మెల్యే గా ఐదేళ్ల కాలంలో నరేందర్ రెడ్డి కోడంగల్ ను అభివృద్ధి చేశారని, అనునిత్యం ప్రజల్లోనే ఉండే వ్యక్తి నరేందర్ రెడ్డి అని, ఈసారి కూడా కోడంగల్ ప్రజలు కారు గుర్తు పై ఓటేసి భారీమెజార్టీతో నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.

రేవంత్ రెడ్డి సిఎం ఆఫీసు లో అటెండర్ కూడా కాలేడు

నరేందర్ రెడ్డినరేందర్ రెడ్డి మాట్లాడుతూ

రేవంత్ రెడ్డి తొమ్మిదేళ్ల పాలనలో కనీసం తొమ్మిది సార్లు కూడా కోడంగల్‌కు రాలేడని ఘాటుగా స్పందించారు.రెండు సార్లు కోడంగల్ లో గెలిచిన రేవంత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేడనీ,ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కాడని, ఏ ముఖం పెట్టుకుని మళ్ళీ కోడంగల్ ప్రజలను ఓట్లడుగుతున్నారనీ ప్రశ్నించారు....ఓటమి భయం పట్టుకుని రేవంత్ రెడ్డి, గురునాథ్ రెడ్డి లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ, ఇది ఎక్కువ కాలం సాగదని హితువు పలికారు..సిఎం అవుతానని ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్ రెడ్డి సిఎం కాదు కదా కనీసం సిఎం కార్యాలయంలో అటెండర్ కూడా కాలేడనీ దుయ్యబట్టారు.... ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని వీడి 200 మంది యువకులు బిఆర్ ఎస్ పార్టీ లోకి చేరారు.. వారికిగులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు....

ఆశీర్వాద సభకు అదిరే ఏర్పాట్లు

- కేసీఆర్ రాకతో పైలెట్ కు పట్టం
- కనీవీని ఎరుగని రీతిలో జనసమీకరణ
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు

వికారాబాద్, ఆగస్టు 21, మనం ప్రతినిధి : తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు అదిరిపోయే ఏర్పాట్లు చేస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కరణం పురుషోత్తం రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేతృత్వంలో బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. సీఎంతో పాటు రాష్ట్ర గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి, చేవేళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఇతర ముఖ్యనేతలు పాల్గొంటారని చెప్పారు. పట్టణంలోని విలియమూన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభకు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తున్నామన్నారు.

ఓ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు రూ.40 లక్షలు బ్యాగులో నోట్ల కట్టలు..!

- రాంగ్ రూట్లో వచ్చి దొరికిన రవాణా దారులు
- భారీ మొత్తాన్ని సీజ్ చేసిన పోలీసులు
- తాండూరు పట్టణంలో సంఘటన

వికారాబాద్, ఆగస్టు 21,మనం ప్రతినిధి : హ్యాండ్ బ్యాగులో నోట్ల కట్టలు దాచుకుని వెళుతున్న వ్యక్తులు రాంగ్ రూట్లో వెళ్లి పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. వారి వద్ద లభించిన భారీ మొత్తాన్ని పోలీసులు సీజ్ చేశారు. ఈ సంఘటన మంగళవారం తాండూరు పట్టణంలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం మారేపల్లిలోని సుమిత్ర కాటన్ మిల్లుకు చెందిన వినయ్ గార్డ్, వీరారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు రెండు హ్యాండ్ బ్యాగులో సుమారు రూ.40 లక్షల నగదును బైకుపై తరలిస్తున్నారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద రాంగ్ రూట్లో వెళుతున్న వీరి బైకును తనిఖీలో ఉన్న పోలీసులు అడ్డుకున్నారు. అనుమానంతో బ్యాగులను సోదా చేయగా అందులో రూ.50ల నోట్ల కట్టలు, రూ.100ల నోట్ల కట్టలు, రూ.500ల నోట్ల కట్టలు కనిపించాయి. వారిని పోలీస్టేషన్ కు తరలించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులను తరలించడం పట్ల మొత్తాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. స్క్రీనింగ్ కమిటికి సీజ్ చేసిన నగదును అందజేస్తామన్నారు. ఈ ఎన్నికల కోడ్‌లో ఇంత మొత్తం సీజ్ చేయడం ఇదే మొదటిసారి అన్నారు. అయితే డబ్బులను ఎక్కడి తగిలిస్తున్నారనే దానిపై విచారణ చేపడుతున్నామని తెలిపారు.

అభివృద్ధికి అందలం రోహిత్ రెడ్డి విజయం తథ్యం : ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాల్, నవంబర్ 21, మనం న్యూస్: ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. సోమవారం జక్కపల్లి ముకుందాపూర్ గ్రామాలలో సీనియర్ నాయకులు జక్కపల్లి యాదిరెడ్డి గణేష్ తో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా ఆశీర్వాదం ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డి విజయం తధ్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి గెలుపుకు బాటలు వేస్తుందన్నారు. మండల పరిధిలోని ఏ గ్రామం వెళ్ళిన పైరేట్ రోహిత్ రెడ్డికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. పది రోజులు హైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తే ఐదు సంవత్సరాలు అభివృద్ధి పథంలో ఎలాంటి కష్టానష్టాలు లేకుండా సుఖ సంతోషాలతో ఉంటామన్నారు. జక్కపల్లి ముకుందాపూర్ గ్రామస్తులు ఇంటింటి ప్రచారంలో దూసుకు వెళ్తున్న టిఆర్ఎస్ కార్యకర్తలు

బషీరాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని

- ప్రారంభించిన పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి

బషీరాబాద్, నవంబర్ 21, మనం న్యూస్: బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి రిబ్బెన కట్ చేసి ప్రారంభించడం జరిగింది, అదేవిధంగా జోరుగా ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ పథకాల గురించి తెలియజేయడం జరిగింది కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, జమీర్, జిలాని, బాలే సాబ్, ఆనంద్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మీ ఆశీర్వాద బలమే విజయానికి పునాది

వికారాబాద్, ఆగస్టు 21,మనం ప్రతినిధి : తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 27వ వార్డులో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తరుపున సతీమణి ఆర్తి రెడ్డి చేసిన ప్రచారానికి వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వార్డులో ఆర్తి రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించుకోవాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మి దగా పడి ఇబ్బంది పడద్దని సూచించారు. ప్రజా ఆశీర్వాదమే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి పునాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, కౌన్సిలర్ సంగీత ఠాకుర్ తదితులున్నారు.

మీ మద్దతుతోనే నెగ్గేస్తా..!

- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- సంఘాలతో ఆత్మీయ సమావేశాలు

వికారాబాద్, ఆగస్టు 21,మనం ప్రతినిధి : తాండూరులోని అన్ని సంఘాల మద్దతుతో ఎన్నికల్లో నెగ్గుతానని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య, కుమ్మరి, కమ్మరి తదితర సంఘాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ సర్కారు అన్ని వర్గాల సంఘాల అభ్యున్నతికి ప్రాధాన్యమిచ్చిందన్నారు. కుల, చేతి వృత్తి దారులకు ఆర్థిక చేయూతను అందించిందని అన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.అదేవిధంగా తాండూరులోని అన్ని సంఘాల అభివృద్ధికి తనవంతుగా తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు అందిస్తే నెగ్గితీరుతానని అన్నారు. తనకు అన్ని సంఘాలు అండగా నిలవాలని కోరారు. ఇందుకు ఆయా సమావేశాల్లో సంఘాల సభ్యులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మద్దతు ఇచ్చేందుకు అంగీకరించారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి. తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య, యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్త.. శ్రీశైల్ రెడ్డి, కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కట్కం వీరేందర్, ఉపాధ్యక్షులు కోటం మురళి, కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్, దేవాలయాల చైర్మన్లు కుంచం మురళీధర్, భాను ప్రసాద్, మహిళ సంఘం అధ్యక్షురాలు సరిత, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, కుమ్మరి, కమ్మరి సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

పరిగి, నవంబర్ 21, మనం న్యూస్: పరిగి నియోజకవర్గం తొండపల్లి గ్రామం నికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు కావలి యాదయ్య కావలి రామయ్య కావాలి రామకృష్ణ కురువ సాయన్న కురువ శ్రీనివాస్ కుమ్మరి చెన్నయ్య కుమ్మరి నర్సింలు కుమ్మరి రవి మరియు 50 మంది నాయకులు కార్యకర్తలు పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోవడం ఖాయం

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం
- పాత తాండూరు యువత రితేష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

వికారాబాద్, ఆగస్టు 21, మనం ప్రతినిధి : మోసపూరిత కాంగ్రెస్ పార్టీ మాటలను ఎవరు నమ్మి మోసపోవద్దని పాత తాండూరు యువకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ పరిధి 16, 18వ వార్డులకు చెందిన పాత యువకులు రితేష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రితేష్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు అభివృద్ధి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, ఆ పార్టీని నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. తాండూరు అభివృద్ధి కోసం ఎన్నికల్లో పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ హనుమాన్ దేవాలయ చైర్మన్ సంజీవరావు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రం శ్రీధర్, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైలెట్ గెలుపుపై బీసీల గురి

- యాలాల మండలంలో విస్తృత ప్రచారం
- ఎమ్మెల్యేకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి
- పాల్గొన్న బీసీ సంఘం జా. కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్

వికారాబాద్, ఆగస్టు 21, మనం ప్రతినిధి : తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపుకోసం బీసీ సంఘం నాయకులు గురిపెట్టారు. గత వారం, పది రోజులుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తాజాగా మంగళవారం యాలాల మండలంలోని బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, అగ్గనూర్, దౌలాపూర్, గిరిజాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నేతలు ఆయా గ్రామాల్లో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బీసీల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నారని ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బీసీల కోసం రూ.2 కోట్లతో 2ఎకరాలలో బీసీ సమీకృత భవన నిర్మాణానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డిని గెలిపిస్తే బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తారని అన్నారు. ఎన్నికల్లో రోహిత్ రెడ్డి కోసం కారుగుర్తుకు ఓటేసి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, అగమూర్ సర్పంచ్ భీమప్ప, తిమ్మాయిపల్లి కృష్ణ, వెంకటయ్య, చాకలి కృష్ణ, బీసీ సంఘం నాయకులు బస్వరాజు, రాము, వెంకటేష్, నవీన్, తమ్మప్ప, చంద్రశేఖర్. హరి, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట దశదిశ మార్చిన వీరుడు జగదీష్‌రెడ్డి

- కొట్లాడి నిధులను తెచ్చి అభివృద్ధిలో నియోజకవర్గం ప్రథమస్థానం
- కాళేశ్వరం, మూసి జలాలతో 2.15 లక్షల ఎకరాల సాగువిస్తీర్ణం
- దళితబంధు తరహాలోనే బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే గిరిజన బంధు
- ఉపాధికల్పన, సంక్షేమం అభివృద్ధిలో పరుగులు పెడుతున్న పేట సెగ్మెంట్
- హ్యాట్రిక్ విజయం గుంటకండ్లకు అందిస్తే ఉన్నతమైన స్థానంలోనే కొనసాగుతాడు
- కాంగ్రెస్, బిజెపిలకు ఓట్లు వేస్తే మురుగుకాల్వలో వేసినట్లే
- మెడికల్ కాలేజ్, ఐటి హబ్‌లు పేటకు తలమానికం
- రాష్ట్ర వ్యాప్తంగా ఆటోవాలలకు ఫిట్‌నెస్, పర్మిట్‌లను తీసివేస్తాం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 అసెంబ్లీ స్థానాలలో గులాబి జెండా ఎగుతుంది

- ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వద సభలో.... ముఖ్యమంత్రి కేసిఆర్

సూర్యాపేట నవంబర్ 21, మనం ప్రతినిధి: సూర్యాపేట నియోజకవర్గం దశ... దిశను మార్చిన వీరుడు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డినే అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మంగళవారం ఎనికల ప్రచారంలోభాగంగా జిల్లాకేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కేసిఆర్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు 60 సంవత్సరాల పాలనలో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గోసపడడారని, తాను స్వయంగా పాదయాత్ర చేసి ఇక్కడి ప్రజల ఇబ్బందులను స్వయంగా చూసి చలించిపోయానని, రాష్ట్రం ఏర్పాటు అయి తెచ్చుకున్న తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సూర్యాపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసుకోవడమే కాకుండా మెడికల్ కళాశాల, ఐటి హబ్‌లు పేటకే తలమానికంగా నిలిచాయన్నారు. రూ. 7.5 వేలకోట్ల నిధులు తెచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత జగదీష్‌రెడ్డిదేనని, ముఖ్యంగా సద్దల చెరువు మీని ట్యాంక్ బండ్, పుల్లరెడ్డి, నల్లచెరువుల పునరుద్ధికరణ, కులమతం, జాతి లేకుండా అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొచ్చామని, గ్రామ పట్టణాలలో గతంతో పోలిస్తే ఇప్పుడేలా శుభ్రంగా ఉన్నాయో ప్రజలే ఆలోచించాలని, మనిషి మరణిస్తే పుడ్చడానికి జాగలేని తరుణంలో నేడు ప్రతి గ్రామపట్టణాలలో అన్ని వసతులతో స్మశాన వాటికలు ఏర్పాటు చేసింది నిజంకాదా అని, ఇవన్ని చూసిన ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తరహాలోనే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజన బంధును ప్రవేశ పెడతామని ప్రకటించారు. తలసరి ఆదాయంలో రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్వయంగా తెలంగాణలో వ్యవసాయ క్షేత్రాలలోని మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తే ఈ ప్రకటనను అడ్డుకున్నది ఒక్క తెలంగాణ రాష్ట్రమేనని గుర్తుచేశారు. లేకుంటే రైతుల నెత్తిలో రూ. 25వేల కోట్ల విద్యుత్ భారం పడేదని, కాళేశ్వర జలాలు, మూసి ప్రాజెక్ట్ పునరుద్ధరికరణతో సూర్యాపేట నియోజకవర్గంలోనే 2. 15 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగి రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలిచిందని అన్నారు. దీంతో అన్నదాతలు ఆరికంగా నిలదొక్కుకుంటున్నారని అన్నారు. రైతుబంధు అమలు చేస్తుంటే ఎంపి ఉత్తమ్‌కూమార్‌రెడ్డి పంట పెట్టుబడి సాయం దండగ అని ఎద్దేవా చేశారని, అలాంటి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రి జగదీష్‌రెడ్డిని మూడవసారి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి సంక్షేమ ఫలాలను దృష్టిలో పెట్టుకుని భారీ మేజార్టీతో గెలిపించుకోవాలని ఆకాంక్షించారు. మూడవసారి కూడా జగదీష్‌రెడిని సెగ్మెంట్ ప్రజలు ఉన్నత స్థానంలో చూస్తారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గ స్థానాలలో గులాబి జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో టాక్సీ కార్మికులకు ఫిట్‌నెస్ రూ. 700, పర్మిట్ రూ. 500 లను తీసివేస్తామని హామి ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అలాంటి పార్టీని తరిమివేయాలని, కాంగ్రెస్ పార్టీ పగటివేషగాళ్లలా ప్రజల ముందుకు వస్తున్నారని, తెలంగాణ హస్తం పార్టీ చేసిన ద్రోహం జనం మర్చిపోలేదని అన్నారు. ప్రారిశ్రామికవాడ, టూరిస్ట్ సర్కిల్, డ్రైపోర్డ్‌లను ఏర్పాటును మంత్రి జగదీష్‌రెడ్డి కోరుతున్నారని, తప్పకుండా వీటన్నింటిని అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, గోరేటి వెంకన్న, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు గండూరి ప్రకాశ్, డా. రామ్మూర్తి, ఉప్పల ఆనంద్, మారిపెద్ది శ్రీను, వెంకటనారాయణగౌడ్, వైవి, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువకులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

నడిగూడెం, నవంబర్ 21, (మనం న్యూస్): ప్రత్యేక రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది నిరుద్యోగుల విద్యార్థుల మరణాలకు కారణమై వచ్చిన రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉపాధి లేక ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుటుంబానికి పదవులు ఇచ్చుకొని బంగారు కుటుంబగా చేసుకున్నారని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఇచ్చిన హామీలను కొత్త నాటకాలు తెరలేపుతు బీసీ బంధు, దళితబంధు, మైనార్టీ బంధులంటు ఎన్నికలకు వస్తున్నారని ఉద్యోగాలను అమ్ముకొని నిరుద్యోగుల జీవితాలను నశనం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండు మహేష్, మేలుగురి నాగరాజు, కాసాని శివకృష్ణ, మండవ నర్సయ్య, బానాల సతీష్, మహేష్, సందీప్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రజల పడుతున్న బాధల నుండి విముక్తి పొందాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 21, మనం న్యూస్: సూర్యాపేట నియోజకవర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, వారు పడుతున్న బాధల నుండి విముక్తి పొందాలని శ్రీ రాజ శ్యామల మాతంగేశ్వరి అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం గాంధీ నగర్‌లోని స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి గోపూజ, గురు ప్రార్థన, మహ సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆచార్యాది రుత్విగ్వరణం, యాగశాల సంస్కారం, సహస్ర మోదక గణపతి హోమం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, ధరావత్ నీలాబాయి లింగానాయక్, అన్నెపర్తి రాజేశ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించిన ఘనత బీఆర్ఎస్‌దే

- గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు, పోడు భూములకు పట్టాలు ఇచ్చాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- తండాలలో ఎమ్మెల్యే సైదిరెడ్డికి బ్రహ్మరథం పట్టిన గిరిజనులు

పాలకీడు, నవంబర్ 21,, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించిన ఘనత బీఆర్ఎస్ దే అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పాలకీడు మండల పరిధిలోని శూన్యపహాడ్, జాన్‌పహాడ్ దర్గా, రావిపహాడ్, మహంకాళిగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి పర్యటించిన ప్రతి గ్రామం, తండాల్లో ప్రజలు తండోపతండాలుగా పాల్గొని కోలాట నృత్యాలతో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హమీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. రమణ నాయక్, కాసోజు శంకరమ్మ, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ధరావత్ నవీన్‌నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయిబ్రహ్మణుల మద్దతు ఎమ్మెల్యే సైదిరెడ్డికే.... హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నాయిబ్రహ్మణుల మద్దతు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డికి ప్రకటించి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డిని శాలువ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనగారిన బీసీ కులాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. నాయిబ్రహ్మణులకు ఉచితంగా 250యూనిట్ల విద్యుత్, మోడ్రన్ సెలూన్‌లు ఏర్పాటు చేశామన్నారు. బీసీ బంధు ద్వారా ఎంతో నాయిబ్రహ్మణులకు అవకాశం కల్పించామన్నారు. సంపూర్ణ మద్దతు ప్రకటించిన నాయిబ్రహ్మణులకు ఎమ్మెల్యే సైదిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు సుతారి శ్రీనివాస్, శిల్ప శ్రీను, సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్‌రావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తాం... 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌ను ఓడించాలి
- స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 21, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన 100రోజులలో ప్రజలకిచ్చిన 6గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన మాజీ గ్రంధాలయ చైర్మన్, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నని సంపత్‌కుమార్ తన అనుచరులతో కలిసి మంగళవారం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన పిన్నని సంపత్, వారి అనుచరులకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తన హయాంలో రోల్‌మోడల్‌గా గుర్తింపు తెచ్చానని 50కోట్ల రూపాయలతో మట్టపల్లి కృష్ణానదిపై ఆంధ్రా, తెలంగాణను కలుపుతూ వంతెనను నిర్మించడంతో పాటు నియోజకవర్గ పరిధిలోనే అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఎత్తిపోతల నిర్మాణాలు, మున్సిపాలిటీల అభివద్ధి, గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టానన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను ప్రజలు వ్యతిరేఖిస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ప్రతి మండలంలో మోడల్ మోడ్రన్ గ్రంధాలయాలు ఏర్పాటు చేస్తానని, నిరుద్యోగ యువతియువకుల కోరిక మేరకు నియోజకవర్గ కేంద్రంలో విశాలమైన క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తానని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ సుంకరి శివరాం, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్‌కుమార్, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రి బాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కారెంగుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు జైలు, గల్లా వెంకటేశ్వర్లు, కోలపూడి యోహాన్, ఇట్టిమల్ల బెంజిమెన్, మేళ్ళచెర్వు ముక్కంటి, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరికలు.... హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వైఎస్ఆర్‌టీపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మర్రి యశోధ రెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, తమ్మిశెట్టి గిరి వారి అనుచరులు 23,24వ వార్డులకు చెందిన 100కుటుంబాలు మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

రహస్యంగా ఓటింగ్ చేపట్టాలి

సూర్యాపేట, నవంబర్ 21, మనం ప్రతినిధి: త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వద్ధులు, దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి నిబద్ధతతో ఒక్కొక్క ఓటర్‌ను కలిసి రహస్యంగా ఓటింగ్ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు డా. కౌశిగన్, బాలకిషన్ ముండా, అధనపు కలెక్టర్ ప్రియాంలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలోని సూర్యాపేట 5, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజుర్‌నగర్ 13 మొత్తం 35 బృంధాలను నియమించామని తెలిపారు. ఈ బృంధాలు రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బిఎల్ఓలు, సెల్ ఫోన్‌ల ద్వారా ఓటర్ సమాచారం అందించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రాలలో వాస్తవంగా ఎలా జరుగుతుందో, పోస్టల్ బ్యాలెట్ కూడా అలాగే రహస్యంగా చేపట్టాలని సూచించారు. 1008 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కమిటీలో పిఓ, ఎపిఓ, విడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్‌లు పోలింగ్ ఏజెంట్ అలాగే జందోబస్తుకు పోలీసులు ఉంటారని తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో 23, 24, 25 తేదీలలో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, కమిటీ బృంధాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సారు... కారు... మళ్లీ రావాలి కేసీఆర్ సర్కార్

- ఇదే నా నినాదం .... గాదరి కిశోర్‌కుమార్
- 24గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా... కేవలం 3గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలా
- తుంగతుర్తిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

తుంగతుర్తి, నవంబర్ 21, (మనం న్యూస్): గత 15ఏళ్లలో ఏనాడు ప్రజలు, రైతాంగం కరెంటు కష్టాలు చూడలేదని మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలా 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలనో ప్రజలు తేల్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం, సంగెం, దేవునిగుట్ట తండ గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కిశోర్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కోలాట బృందాలు, డప్పు చప్పులతో ఎమ్మెల్యే ప్రజలు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు ప్రస్తుతం గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ప్రజలు బేరేజ్ వేసుకోవాలని సాగు, తాగునీరు గ్రామాల్లో సీసీ రోడ్లు మంచినీటి ట్యాంక్‌లు అన్ని రకాల మౌళిక వసతులు సమకూర్చుమన్నారు. 24గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా.....కేవలం 3గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలా అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిగయుగేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ మాజీ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, ఎంపీపీ కవితరాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు రామకృష్ణారెడ్డిలతో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలి

- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ
- మండలంలో సీపీఎం ఇంటింటి ప్రచారం

హుజూర్‌నగర్, నవంబర్ 21, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉండే మీ బిడ్డగా నన్ను ఆశీర్వధించి గెలిపించాలని సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు. మంగళవారం మండల పరిధలోని అమరవరం, శ్రీనివాస్‌పురం, లింగగిరి, గోపాలపురం బూరుగడ్డ, కరక్కయాలగూడెం, మర్రిగూడెం గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాధ పార్టీని, ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తున్న పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సీపీఎం అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గ్రామాల్లో అంతర్గాత రహదారులు, పట్టణాల్లో రింగ్‌రోడ్డులు, మహిళల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇండ్లు లేని వారికి ఇంటిస్థలం, గహనిర్మాణంకు ఆర్థికసాయం అందేలా పోరాడాతా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు టీ. జ్యోతి, సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు మల్లు నాగార్జున్‌రెడ్డి, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, కొప్పుల రజిత, నర్సింహరావు, సైదమ్మ, శేఖర్, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

నేను రత్నం కాబట్టే 3 సార్లు గెలిపించారు

- కాంగ్రెస్‌కు 20 సీట్లు వస్తాయనుకుంటే
- కాకిలా ఎందుకు తిరుగుతున్నావ్...
- ఇందిరమ్మ రాజ్యమంటే అభివృద్ధి సంక్షేమం
- దళిత బంధు అమలుకు నేను సూచనలు చేయలేదా..?
- అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం సరికాదు
- సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్
- కేసీఆర్ అవినీతిపై బిజెపి మౌనమంటూ విమర్శ

ఖమ్మం, నవంబర్ 21, (మనం బ్యూరో): రాయేదో రత్నమేదో ప్రజలకు తెలుసు. భట్టి విక్రమార్క రత్నం లాంటి మనిషి కాబట్టే మధిర ప్రజలు మూడుసార్లు గెలిపించారు. కేసీఆర్ అనే ఓ బండ రాయిని.. రత్నం అనుకుని పదేళ్లు నెత్తిన పెట్టుకున్న ప్రజలు బండకేసి బాధడానికి రెడీ అవుతున్నారు. వంద మంది కేసీఆర్ వచ్చి మీటింగులు పెట్టినా నన్ను ఏం చేయలేరు, మధిర ప్రజలను కొనలేరంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. నువ్వు (కేసీఆర్), నీ కొడుకు, నీ అల్లుడు, నీ బిడ్డ ఎవరు వచ్చి ఎన్ని కుట్రలు చేసినా ఏం చేయలేరంటూ మండిపడ్డారు. ఇప్పుడే కాదు.. గతంలోనూనన్ను ఓడించాలని కేసీఆర్ ఇలాగే ప్రయత్నించారు.. కానీ సఫలం కాలేకపోయారని విమర్శించారు. రాష్ట్రానికి దశా దిశా నిర్దేశం చేసే వ్యక్తిని గెలిపించాలని మధిర ప్రజలు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేవలం 20 సీట్లే వస్తాయని భావిస్తే.. కాకిలా ఎందుకు తిరుగుతున్నారు. నన్ను గెలిపించండి.. నా అభ్యర్థిని గెలిపించండని లెక్కకు మిక్కిలిగా సభలు పెడుతున్నావంటూ ప్రశ్నించారు. గజ్వేల్లో గెలవలేనని కామారెడ్డి వెళ్లిన కేసీఆర్.. కాంగ్రెస్ ఓడిపోతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కేసీఆరుకే దిక్కులేదు.. కేసీఆర్ పెట్టిన అభ్యర్థి మధిరలో ఏం గెలుస్తారు..?, రాష్ట్రానికి దశ దిశా నిర్దేశించే వాళ్లు మధిర నుంచి ఎన్నికవ్వాలని తమ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలకు పైగా విజయం సాధించబోతోందని జోస్యం చెప్పారు. తెలంగాణ సీఎం ఎవరో తమ అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే అభివృద్ధి సంక్షేమం. సంస్కరణ తీసుకొచ్చి భూములు పంచడం, హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవంతో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు తొలగించడానికి ఇందిరమ్మ రాజ్యంలోనే 20 సూత్రాలు తెచ్చారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ పని, పింఛన్లు, బ్యాంకుల జాతీయకరణ, మిశ్రమాధిక విధానాలు, బహుళార్థక సాధక ప్రాజెక్టులు ఇలా అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యమన్నారు. బాంచన్ దొర అనే వారిని బానిసలనుంచి విముక్తి చేసి నిటారుగా నిలబెట్టింది ఇందిరమ్మ రాజ్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యం వద్దని ఫ్యూడలిస్టుల రాజ్యంలోకి తీసుకొని వెళ్లాలని అనుకుంటున్నావా కేసీఆర్? అంటూ ప్రశ్నించారు. సీఎంగా ఉండి కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయ్యారు. సీఎల్పీ నేతగా నా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తూనే రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ప్రయత్నించానన్నారు. దళిత బంధు అమలు విషయంలో కేసీఆర్ నన్ను ఆహ్వానించింది నిజం కాదా..? నేను సూచనలు చేసింది నిజం కాదా..?అని ప్రశ్నించారు. దళిత బంధునుకేసీఆర్ఓట్ల కోణంలో మాత్రమే చూశారన్నారు. భట్టి విక్రమార్కకు భయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ మధిరకు దళిత బంధు ఇచ్చారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను లెక్కలతో సహా అసెంబ్లీలో నిలదీయడంతో దళిత బంధు తెచ్చారని విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తికి కేసీఆర్ చేసిందేమిటీ..? గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన పవర్ ప్రాజెక్టుల వల్ల ఇప్పుడు కరెంటు కొరత లేదు, తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో సోనియా గాంధీ రాష్ట్రానికి నాలుగు శాతం ఎక్కువగా కరెంటు కేటాయించరాన్నరు. కెసిఆర్ ప్రారంభించిన భద్రాద్రి, యాదాద్రి ఇప్పటికీ ఉత్పత్తి ప్రారంభం కాలేదు, కరెంటు ఎక్కడినుంచి తెచ్చి కేసీఆర్ ఇస్తున్నాడని ప్రశ్నించారు. తానే కరెంటు ఇస్తున్నానని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉంది. ముఖ్యమంత్రి స్థాయిలో అడ్డగోలుగా అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. ధరణి గురించి మేం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోయారు. ఇంకా ధరణి గురించి కేసీఆర్ ఏం చర్చిస్తారు..? నేను మూడు సార్లు గెలిచినా మధిర సమస్యల పరిష్కారానికి కృషి చేశాను కేసీఆర్ రాష్ట్ర సంపదను దోచుకున్నారు.. నేను మధిర సంపదను దోచుకోలేదు.. అభివృద్ధి చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపదను కేసీఆర్ కుటుంబ సభ్యులు దోపిడీ చేసేస్తున్నారు. కేసీఆర్ లాంటి వాడు 50 ఏళ్ల క్రితం అధికారంలోకి వచ్చుంటే గుండు సూది కూడా ఉత్పత్తి చేయలేకపోయేవాళ్లం. పదేళ్లల్లో కేసీఆర్ అప్పులు తప్ప చేసిందేముంది..? ఏమైనా అంటే కాళేశ్వరం అంటారు.. కాళేశ్వరం ఏమైందో చూశారుగా..?కేసీఆర్ చేసిన అవినీతిపై బీజేపీ ఇన్నాళ్లు ఏం చేస్తున్నారు..? గాడిదలు కాస్తున్నారా..? కేసీఆరుకు కాళేశ్వరం ఏటీఎంగా మారిందని కేంద్ర హోం మంత్రే చెప్పారు.. ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మధిరలో 40 వేల నుంచి 50 వేల మెజార్టీతో గెలుస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్సి రాములు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల రమ్యారావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికో పథకమే నన్ను గెలిపిస్తుంది

- బిఆర్ఎస్ ఎంఎల్ఏ అభ్యర్థి వనమా
- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి వనమాకు ప్రజలు బ్రహ్మరథం

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21, (మనం ప్రతినిధి): సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతి ఇంటికో పథకమే తిరిగి నన్ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, మున్యా తండా, దుడియా తండా, పెద్దతండ,రేగళ్ల ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో ప్రతి కుటుంబానికి ఒక పథకం అందే విధంగా రూపకల్పన చేసి అమలుపరుస్తున్నారని చెప్పారు. ప్రజలు ఈ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఇంటికో పథకం ద్వారా ప్రజల్లో కేసీఆర్ పై అపార నమ్మకం కలిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై మాటలు చెప్పే నాయకుల నమ్మొద్దు అని ఎన్నికల్లో తప్పనిసరిగా వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితరపించే తనలాంటి వాళ్ళని ఆదరించాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చి పోయే వాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని నాలుగు దశాబ్దాలుగా ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఇప్పటివరకు ఎవరికైనా అందని సంక్షేమ పథకాల విషయంలో తన వంతు కృషి చేసి అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 4,000 మందికి పైగా పోడు పట్టాలను అందించిన ఘనత తనదేనని, పోడుపట్టాలు పొందిన రైతులు ప్రస్తుతం రైతుబంధు పథకాన్ని సైతం పొందుతున్నారని ఇది కేసీఆర్ కృషి ఫలితమేనని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందరికీ పోడు పట్టాలను అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. ప్రజలు ఎలాంటి ఆలోచన చేయకుండా మరొకసారి బీఆర్ఎస్‌ను గెలిపించి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోష్యం చెప్పారు. గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు సైనికుళ్లా పనిచేస్తూ తన విజయం కోసం కృషి చేస్తున్నారని ఇందుకోసం అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ప్రచారంలో ఎడవల్లి కృష్ణ, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు,ఎంపీపీ భూక్య సోనా, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ఉన్నారు.

విస్తృతంగా కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

కారేపల్లి రూరల్, నవంబర్ 21, (మనం న్యూస్): వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం సింగరేణి మండల పరిధిలోని పొల్లంపల్లి తండా, మోకాళ్ళగుంపు, అలియాతండా, ఊసిరికాయలపల్లి, నడిమూరు, సీతారాంపురం, కొత్తూరుతండా, చిన్నమడంపల్లి, మోకాళ్ళరామయ్య, లాలు తండా, పెద్దమడంపల్లి, చర్లపల్లి, బస్వాపురం, అనంతరంతండా, గాంధీనగర్, కొమ్ముగూడెం, ముత్యాల గూడెం గ్రామాలలో పర్యటించారు. అడుగడుగునా ప్రజలు రాందాస్ నాయక్‌కి ఘన స్వాగతం పలికారు. బాణాసంచాలు కాల్చుతూ, డీజే చప్పుల నడుమ బంజారా మహిళలు నృత్యం చేస్తూ మాలోత్ రాందాస్ నాయక్‌కి వీర తిలకం దిద్ది తమ గ్రామాలలోకి ఆహ్వానించి న తీరు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ముందుగా శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో రాందాస్ నాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజారి కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాందాస్ నాయక్ మాట్లాడుతూ తల తాకట్టు పెట్టయినా సరే పోడు భూముల పట్టాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటా నని, కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించండి అసెంబ్లీలో మీ తరపున పోరాడతానని అన్నారు. నిత్యం పోడుని నమ్ముకుని జీవనం కొనసాగించే ప్రజలకు పోడు పట్టాలిస్తానని చెప్పి లక్షల్లో పోడుదారులుంటే! కంటి తుడుపుగా వందల్లో పోడు పట్టాలి చ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో కెసిఆర్ పరిపాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు. ఎక్కడ చూసినా ఇంది రమ్మ ఇండ్లే తప్ప డబుల్ బెడ్రూమ్ ఆనవాళ్లు కూడా లేవని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన బ్రతుకుల్లో వెలుగులు వస్తాయి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తనను అ త్యధిక మెజారిటీతో గెలిపించండి!అసెంబ్లీలో మీ తరపున పోరాడతా నని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అ ధ్యక్షులు మేదరి ప్రతాప్, వాంకుడోత్ గోపాల్ నాయక్, నాయకులు పోట్ల మాధవి, మల్లెల నాగేశ్వరరావు, ఇమ్మడి తిరుపతిరావు, గూగు లోత్ శ్రీనునాయక్, సొసైటీ డైరెక్టర్ భానోత్ హిరాలాల్, బానోత్‌దే వ్లానాయక్, భాగం నాగేశ్వరరావు, కోటి అప్పారావు, బానోతు రామ్మూర్తి నాయక్, తోటకూరి రాంబాబు, ధారావత్ భద్రు నాయక్, గుగులోతు నాగవేణి, సపావట్ నాగులు, పోలూరి రామారావు, దూది పాళ్ళ భాస్కర్, మొగిలి ఆదినారాయణ, ఈసాల నాగేశ్వరరావు, మం డేపూడి సత్యనారాయణ, ధారావత్ బద్రు నాయక్, గూగులోత్ కళ్యాణ్, ధోని, రెడ్డబోయిన జగ్గయ్య, భుక్యా మాన్సింగ్, గుమ్మడి నాగే శ్వరరావు, బోడ సేట్రామ్, మజీద్ పాషా పాల్గొన్నారు.

కెసిఆర్‌కి ఓటమి భయం పట్టుకుంది

- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- బిఆర్ఎస్ కుటుంబ పాలనకు స్వస్తి పలకండి
- కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ
- అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించండిః పోదెం
- నియోజకవర్గంలో ఒక్కసారిగా పెరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్
- నాయకుల రాకతో జనసంద్రంగా మారిన మండల కేంద్రం

చర్ల, నవంబర్ 21, (మనం న్యూస్): కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ ను బస్టాండ్ సెంటర్ లో నిర్వహించారు.ఈ మీటింగ్‌తో కార్యకర్తల్లో నయా జోష్ నెలకొంది. కాంగ్రెస్ నాయకత్వం ఊహించినట్లుగానే భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. దీనికి తోడు కాంగ్రెస్ నేతల మధ్య ఐక్యతరాగం ఆ పార్టీ శ్రేణులు అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చినట్లు అయింది. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కార్నర్ మీటింగ్‌లో. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. ముందుగా చర్ల చేరుకున్న నాయకులు డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి వేల మంది కాంగ్రెస్ అభిమానులతో భారీ ర్యాలీతో బస్టాండ్ సెంటర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు.. భద్రాచలం నియోజకవర్గంతో తనకు విడదీయరాని బంధం ఉందని తాను మొదటగా చర్ల మండల కేంద్రంలో అప్పటి టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సమక్షంలో టిడిపి సభ్యత్వం తీసుకున్నానని, నాటి నుంచి నేటి వరకు ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయటం జరిగిందని అన్నారు. మరుమూల ప్రాంతాలకు రోడ్లు, వంతెనలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయాంలో చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వమేనని చర్ల మండలాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిచేలా చేసే బాధ్యత తనదేనని. నిస్వార్థపరుడు గిరిజన బిడ్డ అయినటువంటి పోదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

కెసిఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలకండి ః పొంగులేటి

రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని అమరులు త్యాగాలు చేస్తే నేడు కెసిఆర్ కుటుంబం భోగాలు అనుభవిస్తుందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకుల అండదండలతో జిల్లాలో అక్రమాలకు తెర లేపారని పేదల స్థలాలు,పొలాలు లాగేసుకుంటున్నారని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికార పార్టీ నాయకులు డబ్బు ఆశ చూపిన లొంగని వ్యక్తి పొందెం వీరయ్య అని అన్నారు. అలాంటి నిస్వార్థపరుడు మంచి వ్యక్తిని మళ్లీ ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు.

తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమేః బాలసాని

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కి రెండు కళ్ళు లాంటి వ్యక్తులు తుమ్మల, పొంగులేటి, వారిద్దరి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి పథంలో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నడుస్తుందన్నారు. నియోజకవర్గంలో కొంత మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే ప్యాకేజీలకు కక్కుర్తి పడి పార్టీలో చేరి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి వారికి కను వింపు కలిగేలా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకోవద్దనే ఉద్దేశంతోనే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని. బిఆర్ఎస్ నేతలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు.. వారి మాయ మాటలు నమ్మకండని అన్నారు.

అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించండిః పొదెం

నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా మనల్ని దోచుకుని సంపాదించిన సొమ్ముతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు అధికార పార్టీ కుట్రలు పన్నుతుందన్నారు. వాళ్లు చెప్పే మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మన బతుకులు ఆగం చేస్తారని హెచ్చరించారు. దళిత బంధు పేరుతో దళితులనే దగా చేస్తున్న దగాకోర్లకు మీ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తమ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో తుమ్మల, పొంగులేటి,బాలసాని పర్యటనలతో కాంగ్రెస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకు వెళ్తుందని పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ నాయకులతోపాటు టిపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి ఇర్పా శాంతా, ఎంపీటీసీలు మడకం పద్మ, తాటి జ్యోతి, సర్పంచులు సోడి చలపతి, ఎలకం నరేంద్ర, లింగాపురం సర్పంచ్, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, జవ్వాది రవి కుమార్, బండారు రామకృష్ణ, దేవ భక్తుని రామకృష్ణ (ఆర్కె) చీమకుర్తి వీరభద్రం, తడికల లాలయ్య, తోట మల్ల వరప్రసాద్ , తాటి రామకృష్ణ, మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించిన తెల్లం

- భారీ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు
- ఆదరించండి అభివృద్ధి చేస్తా ః తెల్లం

చర్ల, నవంబర్ 21, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని అటవీ ప్రాంత ఆదివాసి గ్రామాలైన కుర్ణపల్లి,ఏర్రబోరు, బొదనేళ్ళి, చింతగుప్పా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు తన గులాబీ సైన్యంతో బైకులపై తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఆదివాసి గ్రామాల ప్రచారంలో భాగంగా సుమారు 300 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెల్లం వెంకట్రావు సమక్షంలో గులాబీ కండువ కప్పుకున్నారు.అంతరం ప్రచారం రథం పై రోడ్ షో నిర్వహిస్తూ ఆర్.కొత్తగూడెం గ్రామంలో వెంకట్రావు మాట్లాడుతూ ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని,రైతులకు రైతు బందు, వృద్ధులకు పింఛన్ పెంపుదల వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ దే అని ఇవన్నీ గుర్తుంచుకోని ఆదివాసి ప్రజలు మిగతా అన్ని వర్గాల వారు కారు గుర్తుకే మి అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.నేను మి లోకల్ అభ్యర్థిని మి ప్రాంత వాసిని, మికు తెలిసిన డాక్టర్ నీ, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మన ప్రాంతాన్ని అభవృద్ధి చేసి చుపుతాను అని అన్నారు. తరువాత బైకు ర్యాలీ ద్వారా చర్ల మండల కేంద్రానికి చేరుకొని బస్ స్టాండ్ నుంచి గణేష్ నగర్ మీదగా బైకులపై భారీగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోయం రాజారావు, కార్యదర్శి లంక రాజు, ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాపుల కృష్ణ, కాకి అనిల్, ఆలం ఈశ్వర్, బోళ్ళ వినోద్, కాపుల నాగరాజు, అజిజ్, దొడ్డి తాతారావు, అరుణ్, పంజా రాజు, బుల్లబ్బాయి, రావుల కిషోర్, అలవాల బాలు, ఆర్ కొత్తగూడెంసర్పంచ్ ముప్పిడి లక్ష్మి, మాజీ జెడ్పిటిసి సోయం కృష్ణ వేణి, కేశవపురం సర్పంచ్ కోరం నాగేంద్ర,పోలూరి సుజాత, అమ్మాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం రెడ్యా నాయక్

- మాట ఇస్తే మడమ తిప్పేది లేని వ్యక్తి రెడ్యా
- ప్రతి గ్రామ గ్రామాన గుండెలకు హత్తుకుంటున్న ప్రజానీకం
- కాంగ్రెసును బంగాళాఖాతంలో కలపాలి

మరిపెడ, నవంబర్ 21, (మనం న్యూస్): వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో కలపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డి ఎస్ రెడ్యా నాయక్ గెలుపును కోరుతూ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 60 ఏళ్ల కళ్ళను సహకారం చేసి గోదావరి జలాలతో డోర్నకల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి ఏటా రెండు పంటలు పండించే విధంగా కష్టపడిన నాయకుడు మీ రెడ్యా నాయకాని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అసలు నష్టం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణను ఆంధ్రాలో కల్పింది కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. ఆరు నూరైనా అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని జోషియం చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలో 20వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చామన్నారు. రైతుబంధు రూపాయలు 16 వేలకు పెంచుతామన్నారు. ఆసరా పెన్షన్ దశలవారీగా 5000 రూపాయలు ఇస్తామన్నారు. హరహత కలిగిన ప్రతి మహిళకు 3000 రూపాయలు పింఛన్ ఇస్తామన్నారు. ప్రజల నాడీ తెలిసిన ప్రజా నాయకుడు రెడ్యా నాయక్ అని కొని యాడారు. చేసే పనులే చెప్పడం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం ఆయన నైజాం.. మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేసే నాయకుడు, అభివృద్ధికి చిరునామాగా డోర్నకల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన అభివృద్ధి ప్రదాత రెడ్యా నాయక్ అన్నారు. రెడ్యా నాయకులు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రెడ్యా హోదాను పెంచుతానన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామ సహాయం సత్యనారాయణ రెడ్డి, ఏడు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు మున్సిపాలిటీ చైర్ పర్సన్లు, పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన కందాళ

కూసుమంచి, నవంబర్ 21, (మనం న్యూస్): కూసుమంచి మండలం తుర్కగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డీ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీగా చేరినారు, దీంతో తురకగూడెం గ్రామంలోో టిఆర్ఎస్ పార్టీ పెద్ద పార్టీగా ఆవిర్భవించినది, పార్టీల నుండి చేరిన వారికి కందాల ఉపేందర్ రెడ్డి, గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి

సూర్య బాధ్యత లేకుండా ఆడాడు..

విమర్శల వర్షం కురిపించిన మాజీ దిగ్గజం!

నెలరోజులకు పైగా సాగిన వన్డే వరల్ కప్ ముగిసింది. టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడిన టీమిండియా.. ఫైనల్లో తడపడి ట్రోఫీ చేజార్చుకుంది. ఈ మ్యాచులో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన భారత జట్టుకు సరైన ఆరంభం దక్కలేదు. రోహిత్ శర్మ రాణించినా కూడా.. యువ ఓపెనర్ శుభ్మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ విఫలమయ్యారు. హాఫ్ సెంచరీ బాదిన తర్వాత అనుకోని విధంగా కోహ్లీ అవుటవగా.. విపరీతమైన ఒత్తిడికి గురైన రాహుల్ ఇన్నింగ్స్ చక్కదిద్దలేకపోయాడు. ఈ క్రమంలో చివర్లో బ్యాటింగ్కు వచ్చిన సూర్యకుమార్ యాదవ్ మరీ పేలవంగా ఆడాడు. కనీసం బంతిని ఫేస్ చేయడానికి ఆలోచించిన అతను.. టెయిలెండర్లను ఎక్కువగా స్ట్రైకింగ్కు పంపడం ఫ్యాన్స్కు చికాకు తెప్పించింది. దీనిపై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ సల్మాన్ బట్ కూడా స్పందించాడు. ముఖ్యంగా సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ను విమర్శించిన అతను.. అసలు సూర్య ఏం చేయాలని అనుకున్నాడో తనకు అర్థం కాలేదన్నాడు. 'సూర్య ప్లాన్ ఏంటో నాకు అర్థం కాలేదు. టెయిలెండర్లతో కలిసి బ్యాటింగ్ చేసే సమయంలో తను తన షాట్లు ఆడి స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లాలి' అని చెప్పాడు. 'కానీ సూర్య మాత్రం సింగిల్స్ తీసుకొని న్యాన్స్ట్రైకర్ ఎండ్కు వెళ్లిపోయాడు. ఆ టైంలో సూర్య ఏ ఆలోచనతో ఈ పని చేశాడో నాకు ఏమాత్రం అర్థం కావడం లేదు. అసలే పిచ్లో కొంత రివర్స్ స్వింగ్ ఉంది. ఆసీస్ వద్ద అద్భుతమైన పేసర్లు ఉన్నారు. వాళ్లను షమీ, బుమ్రా ఆడలేరు కదా. అప్పుడే సూర్య బాధ్యత తీసుకోవాల్సింది. కానీ అతను అలా చేయ లేదు' అని సల్మాన్ బట్ తెలిపాడు. అదే సమయంలో కోహ్లీ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని, రాహుల్తో కలిసి మరో పది ఓవర్లు అతను బ్యాటింగ్ చేసి ఉంటే భారత్ ఈజీగా గెలిచేదని బట్ అభిప్రాయపడ్డాడు. కానీ దురదృష్టవశాత్తూ కోహ్లీ అవుటయ్యాడని చెప్పాడు. ఆస్ట్రేలియా కీలకమైన సమయాల్లో వికెట్లు తీసుకుందని, దాంతో భారత్ మంచి భాగస్వామ్యాలు నెలకొల్పలే కపోయిందని చెప్పుకొచ్చాడు.

క్రికెట్లో కొత్త రూల్.. ఆలస్యమైతే అంతే!

పరిమిత ఓవర్ల క్రికెట్లో కొత్త రూల్ ప్రవేశపెట్టేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సిద్ధమైంది. బ్యాటర్ల టైమ్డ్ ఔట్ తరహాలో.. బౌలర్ ఆలస్యం చేస్తే పెనాల్టీ విధించాలని ఐసీసీ నిర్ణయించింది. బౌలింగ్ సమయంలో జట్లు సుదీర్ఘ సమయం తీసుకుంటుండటంతో మ్యాచ్లు ఆలస్యంగా ముగుస్తున్నాయి. ఈ సమస్యను తగ్గించేందుకు ఇప్పటికే స్లో ఓవరేట్ పేరిట కెప్టెన్లతో పాటు ఆటగాళ్లకు జరిమానా విధిస్తున్న ఐసీసీ.. నిర్ణీత సమయంలో బౌలింగ్ చేయకపోతే 30 యార్డ్ సర్కిల్ బయట ఒక ఫీల్డర్ను తక్కువ పెట్టే రూల్ కూడా తీసుకొచ్చింది. అయినా స్లో ఓవర్ రేట్లో మార్పులు రాకపోవడంతో ఇప్పుడు స్టాప్ క్లాక్ రూల్ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఈ రూల్ ప్రకారం.. బౌలింగ్ టీమ్ మూడు సార్లు 60 సెకన్ల తర్వాత ఓవర్ ప్రారంభించడంలో విఫలమైతే 5 పరుగులు పెనాల్టీ విధించనున్నారు. ఈ రూల్ను డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టనుంది. స్టాప్ క్లాక్ సాయంతో ఓవర్ల మధ్య ఆలస్యాన్ని గుర్తించనున్నారు.

రింకూ సింగ్కు నో ఛాన్స్..

ఆసీస్తో తొలి టీ20 ఆడే భారత జట్టు ఇదే!

వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ పరాజయం బాధ పచ్చిగా ఉండగానే టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. మెగా ఫైనల్లో టీమిండియాను ఓడించిన ఆస్ట్రేలియాతోనే సొంతగడ్డపై 5 టీ20ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 23(గురువారం)న వైజాగ్ వేదికగా జరిగే తొలి టీ20తో ఈ సిరీస్కు తెరలేవనుంది. ఈ సిరీస్కు ప్రపంచకప్ ఆడిన ఆటగాళ్లలో ముగ్గురు మినహా అందరూ దూరమయ్యారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, షమీ, బుమ్రా, జడేజాతో పాటు కుల్దీప్ యాదవ్, సిరాజ్, శార్దూల్ ఠాకూర్లకు కూడా బీసీసీఐ విశ్రాంతి నిచ్చింది. ప్రపంచకప్ జట్టులో ఉన్న సూర్యకుమార్ యాదవ్కు టీమ్ సారథ్య బాధ్యతలు అప్పగించిన భారత సెలెక్షన్ కమిటీ.. ప్రసిధ్ కృష్ణ, ఇషాన్ కిషన్లను కూడా ఈ సిరీస్కు ఎంపిక చేసింది. శ్రేయస్ అయ్యర్ చివరి మూడు టీ20లకు అందుబాటులోకి వస్తాడని తెలిపింది. సోమవారమే ఈ సిరీస్కు ఎంపిక చేసిన 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. ఈ సిరీస్లో టీమిండియా హెడ్ కోచ్గా వీవీఎస్ లక్ష్మణ్ వ్యవహరించనున్నాడు. తొలి టీ20 జరిగే వైజాగ్కు మంగళ వారమే టీమిండియా చేరుకోనుంది. తొలి సారి సారథ్యం వహిస్తున్న సూర్యకుమార్ యాదవ్, వీవీఎస్ లక్ష్మణ్లకు తుది జట్టు ఎంపిక సవాల్గా మారింది. ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్కు తోడు ఎవరా? అనేది తలనొప్పిగా మారింది. యశస్వి జైస్వాల్ను తీసుకోవాలా లేక ఇషాన్ కిషన్తో ఇన్నింగ్స్ను ప్రారంభించాలా? అనేది తేల్చుకోలేకపోతుంది. ఇషాన్ కిషన్ ఓపెనర్గా బరిలోకి దిగితే హిట్టర్ రింకూ సింగ్కు అవకాశం లభిస్తుంది. అలా కాకుండా ఇషాన్ కిషన్ను మిడిలార్డర్లో ఆడించాలనుకుంటే మాత్రం రింకూ సింగ్ బెంచ్కే పరిమితం కావాల్సి ఉంటుంది. తెలుగు తేజం తిలక్ వర్మ ఫస్ట్ డౌన్లో బ్యాటింగ్ చేయనుండగా.. సూర్యకుమార్ యాదవ్ నాలుగోస్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. రింకూ సింగ్, శివమ్ దూబే హిట్టర్లుగా బరిలోకి దిగనున్నారు. స్పిన్నర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ ఆడనుండగా.. అర్షీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ముఖేష్ కుమార్లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

భారత తుది జట్టు(అంచనా)

రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్షీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ముఖేష్ కుమార్

టీ20 సిరీస్కు ఎంపికైన భారత్ జట్టు

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, రవి బిష్ణోయి, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆవేష్ ఖాన్, ముఖేష్ కుమార్.

రోహిత్ ఆ నిర్ణయం ఎందుకు తీసుకున్నాడో అర్థం కాలేదు: గంభీర్

నెలరోజులకు పైగా సాగిన వన్డే వరల్ కప్ ముగిసింది. టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడిన టీమిండియా.. ఫైనల్లో తడపడి ట్రోఫీ చేజార్చుకుంది. ఈ మ్యాచులో టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన భారత జట్టుకు సరైన ఆరంభం దక్కలేదు. రోహిత్ శర్మ రాణించినా కూడా.. యువ ఓపెనర్ శుభ్మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ విఫలమయ్యారు. హాఫ్ సెంచరీ బాదిన తర్వాత అనుకోని విధంగా కోహ్లీ అవుటవగా.. విపరీతమైన ఒత్తిడికి గురైన రాహుల్ ఇన్నింగ్స్ చక్కదిద్దలేకపోయాడు. ఈ క్రమంలో చివర్లో బ్యాటింగ్కు వచ్చిన సూర్యకుమార్ యాదవ్ మరీ పేలవంగా ఆడాడు. కనీసం బంతిని ఫేస్ చేయడానికి ఆలోచించిన అతను.. టెయిలెండర్లను ఎక్కువగా స్ట్రైకింగ్కు పంపడం ఫ్యాన్స్కు చికాకు తెప్పించింది. ఈ క్రమంలో అసలు అతన్ని జడేజా తర్వాత ఎందుకు దింపారో ఫ్యాన్స్కు అర్థం కాలేదు. టీమిండియా మాజీ లెజెండ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ నిర్ణయం వెనుక లాజిక్ ఏంటో తనకు తెలియలేదన్నాడు. పోనీ సూర్య కన్నా ముందు వచ్చిన జడేజా ఏమైనా రాణించాడా. అంటే అది కూడా లేదు. జడ్డూ ఈ మ్యాచులో 22 బంతుల్లో 9 పరుగులు చేసి అవుటయ్యాడు. సూర్య 28 బంతులు ఎదుర్కొని 18 పరుగులు చేశాడు. 'నేను సూర్య బ్యాటింగ్ చూడలేదు. కానీ అతన్ని ఏడో స్థానంలో పంపడం సరైన నిర్ణయం కాదు. అసలు అలా ఎందుకు చేశారో నాకు అర్థం కాలేదు' అని గంభీర్ చెప్పాడు. అలాగే విరాట్ కోహ్లీ అవుటైన తర్వాత కేఎల్ రాహుల్ చాలా నెమ్మదిగా ఆడాడని గంభీర్ గుర్తు చేశాడు. ఇలాంటి సమయంలో సూర్యను దింపాల్సిందని చెప్పాడు. 'విరాట్ అవుటైన తర్వాత కేఎల్ రాహుల్ ఒక టెంపో లో బ్యాటింగ్ చేశాడు. ఆ టైంలో సూర్యను పంపి ఎగ్రెసివ్ ఆట ఆడా లని చెప్పి ఉంటే అర్థం ఉండేది. కావాలంటే నీ తర్వాత జడేజా ఉన్నా డని అతనికి ధైర్యం చెప్పాల్సింది' అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

భారత్ ఓడిపోయి మంచి పనైంది: పాక్ మాజీ క్రికెటర్

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్ మరోసారి భారత్పై తన అక్కసును వెళ్లగక్కాడు. ఇటీవలే బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్యరాయ్పై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న రజాక్.. మరోసారి తన నోటి విరేచనాలతో భారత అభిమానుల ఆగ్రహానికి గురయ్యాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో టీమిండియా ఓడిపోయి మంచి పనైందని అభిప్రాయపడ్డాడు. టీమిండియా పరాజయంతో క్రికెట్ గెలిచిందన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా ఆస్ట్రేలియాతో గత ఆదివారం జరిగిన ఫైనల్లో సమష్టిగా విఫలమైన టీమిండియా 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. టోర్నీ ఆసాంతం అదిరిపోయే ఆటతో వరుసగా 10 విజయాలు సాధించిన సేన.. కీలకపోరులో మాత్రం తేలిపోయింది.

టైట్ డ్రెస్లో కన్నడ బ్యూటీ ట్రాన్స్ గ్లామర్ షో.. కుర్రకారు ఫిదా..

యంగ్ బ్యూటీ ఇస్మార్ట్ పోరి నభా నటేష్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. చేసింది తక్కువ సినిమాలు అయినా సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ను సొంతం చేసుకుంది.. మొదటి సినిమాతో నటిగా మంచి మార్కులు వేయించుకుంది.. ఆ తర్వాత రెండు, మూడు సినిమాలు చేసిన కూడా పెద్దగా హిట్ టాక్ ను అందుకోలేదు.. కానీ సోషల్ మీడియాలో మాత్రం హాట్ ఫొటోలతో కుర్రాళ్లను రెచ్చ గొడుతుంది.. తాజాగా టైట్ డ్రెస్సులో ఉప్పొంగే ఎద అందాలతో ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.. ఆ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.. ఈ కన్నడ బ్యూటీ నభా నటేష్ నెట్టింట అందాల దుమారం రేపుతోంది. బ్యాక్ టు బ్యాక్ ఫొటోషూట్లతో అదరగొడుతోంది. గ్లామర్ విందుతో కుర్రాళ్లను చూపుతిప్పుకోకుండా చేస్తోంది. లేటెస్ట్ ఫొటోషూట్తో స్టన్నింగ్గా దర్శనమిచ్చింది.. న్యూ ఫొటోషూట్ తో నభా బ్లాక్ అవుట్ ఫిట్ లో మెరిసింది.. తాజాగా నభా టైట్ బాడీ ఫిట్ డ్రెస్ లో షేపులు కనిపించేలా ఫొటోషూట్ చేసింది. ఉబికి వచ్చే ఎద అందాలను కెమెరా ముందు ప్రదర్శించి మతులు చెడగొడుతోంది. ఒక్కో స్టిల్ తో నభా కుర్ర గుండెలకు చిల్లులు పడేలా చేసింది.. ఈ మధ్యకాలంలో ఈ అమ్మడు హాట్ అందాలతో హీటేక్కించింది.. ప్రస్తుతం నభా పిక్స్ సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. కన్నడ భామ గ్లామర్ ట్రీట్ కు కుర్రాళ్లు ఫిదా అవుతున్నారు. లైక్లతో ఫొటోలను వైరల్ చేస్తున్నారు. క్రేజీగా కామెంట్లు పెడుతూ యంగ్ బ్యూటీ గ్లామర్ను తెగ పొగిడేస్తున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎలాంటి సినిమా ఆఫర్లు లేవు. 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత వచ్చిన క్రేజ్ తో ఆయా చిత్రాల్లో నటించింది. కానీ ఆ సినిమాలు ఆశించిన మేర ఫలితానివ్వలేదు. చివరిగా 'మ్యాస్ట్రో' చిత్రంలో నటించింది. అది హిట్ టాక్ ను అందుకోలేదు.. దాంతో మరో సినిమాను అనౌన్స్ చెయ్యలేదు..

మనం సినిమా
manamcinema

మరో అరుదైన రికార్డు సాధించిన జవాన్ మూవీ..

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నటించిన లేటెస్ట్ మూవీ 'జవాన్..కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో జవాన్ మూవీ తెరకెక్కింది. ఈ మూవీలో విజయ్ సేతుపతి విలన్గా నటించారు.. అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార, దీపికా పదుకొనే హీరోయిన్స్గా నటించారు. జవాన్ సినిమాలో ప్రియమణి, సన్యా మల్హోత్రా మరియు సునీల్ గ్రోవర్ కీలక పాత్రలు పోషించారు. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కిన ఈ మూవీని షారుఖ్ ఖాన్ హోం బ్యానర్ రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై గౌరీఖాన్ తెరకెక్కించింది. ఈ మూవీ సెప్టెంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదలైంది. ఒకే ఏడాది రెండు వెయ్యి కోట్ల సినిమాలు చేసి హీరోగా షారుఖ్ ఖాన్ సంచలనం సృష్టించాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'పఠాన్' సినిమా తో కలెక్షన్ ల సునామి సృష్టించిన షారుఖ్ ప్రస్తుతం 'జవాన్' సినిమాతో కలెక్షన్ల మోత మోగించారు. ఇప్పటికే బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర 'జవాన్' సినిమా భారీ కలెక్షన్స్ కొల్లగొట్టింది. సుమారు రూ.1068 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సినీ చరిత్రలో అత్యధిక గ్రాస్ సాధించిన హిందీ సినిమాగా కూడా 'జవాన్' రికార్డు సృష్టించింది. ఇదిలా ఉంటే ఈ సినిమా ఇప్పుడు తాజాగా మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జవాన్ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. నవంబర్ 2 వ తేదీన ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిత్రం.. తొలి రెండు వారాల్లోనే అత్యధికంగా వీక్షించిన చిత్రంగా నిలిచింది. ఏ సినిమా క్రియేట్ చేయలేని అరుదైన రికార్డును జవాన్ మూవీ క్రియేట్ చేసింది. ఈ విషయాన్ని నెట్ఫ్లిక్స్ ఇండియా తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'విక్రమ్ రాథోడ్ మా హృదయాలను, రికార్డులను హైజాక్ చేశారు..! నెట్ఫ్లిక్స్లో అన్ని భాషల్లో విడుదలైన మొదటి 2 వారాల్లో భారతదేశంలో అత్యధికంగా వీక్షించిన చిత్రంగా జవాన్' సినిమా నిలిచింది అంటూ ట్వీట్ చేసింది.

త్రిష పెళ్లి కూతురు.. నేను పెళ్లి కొడుకు.. సారీ ఎందుకు చెప్పాలి

హీరోయిన్ త్రిషపై నటుడు మన్సూర్ ఆలీఖాన్ చేసిన అసభ్యకరమైన కామెంట్స్ కోలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే. లియో సినిమాలో త్రిషతో కలిసి నటించకపోవడం బాధాకరమని.. ముఖ్యంగా త్రిషతో రేప్ సీన్ ఉంటుందని అనుకున్నాను అని ఒక ఇంటర్వ్యూలో చెప్పడం.. అవి కాస్తా వైరల్గా మారడంతో.. త్రిష కూడా స్పందించింది. ఇక ఇండస్ట్రీ మొత్తం త్రిషకు సపోర్ట్గా నిలిచారు. నితిన్ దగ్గరనుంచి చిరంజీవి వరకు త్రిషకు సపోర్ట్ గా నిలిచారు. ఇక మన్సూర్ వ్యాఖ్యలపై నడిగర్ సంఘం కూడా ఫైర్ అయ్యింది. తాత్కాలికంగా అతడిని బ్యాన్ చేస్తూ.. త్రిషను బహిరంగంగా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరిగినా కూడా మన్సూర్.. త్రిషకు సారీ చెప్పడం కుదరదు అని తేల్చి చెప్పడం షాకింగ్కు గురిచేస్తోంది. తాజాగా ఈ వివాదంపై మన్సూర్ ఆలీఖాన్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మరో కొత్త వివాదానికి తెరలేపాడు. త్రిషకు నేను సారీ ఎందుకు చెప్పాలి. నన్ను బ్యాన్ చేసిన నడిఘర్.. ఎందుకు బ్యాన్ చేసిందో నాకు నాలుగు గంటల్లో సమాధానం చెప్పాలి. నేను చేసిన వ్యాఖ్యలను మీడియా తప్పుదారి పట్టించింది. అందుకు త్రిష కూడా స్పందించింది. నేను చేసిన వ్యాఖ్యలు అర్థం చేసుకోకుండా వ్యాఖ్యలను వక్రీకరించి రాసుకొచ్చారు.. త్రిషకు క్షమాపణలు చెప్పే ప్రసక్తి లేదు. నాకు తమిళ ప్రజల మద్దతు పూర్తిస్థాయిలో ఉంది. మా ఇద్దరి ఫొటోలు పక్క పక్కన ప్రింట్ చేశారు. వాటిని చూస్తే.. త్రిష పెళ్లి కూతురు.. నేను పెళ్లి కొడుకులా కనిపిస్తున్నాం.. అయితే నావి కొన్ని మంచి ఫోటోలు తీసుకుంటే బావుంటుంది అని సెటైర్ వేశాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్గా మారాయి. మరి ఈ వివాదం ఎక్కడివరకు వెళ్లి ఆగుతుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.